
దర్శించండి - తరించండి
స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయకస్వామి వారి దేవస్థానం
కాణిపాకం, ఐరాల (మం), చిత్తూరు జిల్లా.
సత్య ప్రమాణాలకు, ప్రత్యక్ష నిదర్శనం...
శ్రీ వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానం శ్రీ స్వామి వారి
శాశ్వత అన్నదాన ట్రస్టులో భాగస్వామ్యం కండి. మీ విరాళాలను ఆన్‌లైన్‌లో కూడా పంపవచ్చు.
A/c No. 136112010000101, IFSC No. UBIN0813613
Bank:Union Bank of India, Kanipakam
మరిన్ని వివరాలకు : 08573-281112, 281747



# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176
https://varthaprabha.com
సమగ్ర వార్తా దినపత్రిక
Circulated Telangana & Andhra Pradesh States

సంపుటి : 23 | సంచిక : 70 | ది.19-5-2024 | విజయవాడ | ఆదివారం | పేజీలు : 8 | వెల : రూ.3/-


## అంబేద్కర్ జీ కి పూజలు చేసిన మోదీ..



**ముంబై, మే 18 (వార్తాప్రభ) :** ప్రధాని మోదీ అంబేద్కర్ విగ్రహానికి పూజలు నిర్వహించారు. ముంబైలోని చైతన్య భూమికి వెళ్లి పుష్పాలు సమర్పించి నమస్కరించారు. తాను ఆ ప్రదేశానికి రావడం అదృష్టంగా భావిస్తున్నట్లు తెలిపారు. ఆయన రాజ్యాంగంలో పొందుపరిచిన విలువలు ఎప్పటికీ అలాగే ఉంటాయని పేర్కొన్నారు.

## ఎన్నికల తనిఖీల్లో.. రూ.8,889 కోట్ల సొత్తు స్వాధీనం: ఈసీ





**న్యూఢిల్లీ,మే 18 (వార్తాప్రభ) :** సార్వత్రిక ఎన్నికల క్రమంలో దేశవ్యాప్తంగా చేపట్టిన తనిఖీల్లో ఇప్పటివరకు రూ.8,889 కోట్ల మేర విలువైన నగదు, మాదక ద్రవ్యాలు, ఇతర తాయిలాలను స్వాధీనం చేసుకున్నట్లు ఎన్నికల సంఘం ప్రకటించింది. జప్తు చేసిన సొత్తులో మాదక ద్రవ్యాలదే 45 శాతం వాటా అని, రూ.3,958 కోట్ల మేర డ్రగ్స్‌ను స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించింది. స్వాధీనం చేసుకున్న సొత్తులో నగదు రూపేణా రూ.849.15 కోట్లు, మద్యం (రూ.814.85 కోట్లు), మాదక ద్రవ్యాలు (రూ.3,958 కోట్లు), బంగారం, వెండి వంటి ఆభరణాలు (రూ.1,260.33 కోట్లు), ఇతర ఉచితాలు (రూ.2006.59 కోట్లు) ఉన్నట్లు ఈసీ తెలిపింది.

## ప్రధాని స్థాయిని దిగజారుస్తున్న మోడీ

- మతోన్మాదంతో ప్రజలను రెచ్చకొడుతున్నారు
- ఎన్నికల అనంతరం రాష్ట్రంలో జరుగుతున్న పరిణామాలు, ఇసుక అక్రమాలపై ఉన్నత స్థాయి విచారణ జరిపించాలి
- పాత్రికేయులతో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ



**రాజమండ్రి,మే 18 (వార్తాప్రభ) :** గత పదేళ్ల కాలంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం దేశ ప్రజలకు ఏ ఒక్క మంచి పని చేయలేదని ప్రాజెక్టులు పరిశ్రమలు నెలకొల్పలేదని, చివరికి పోలవరం ప్రాజెక్టు కూడా పూర్తి చేయలేదని ఈ క్రమంలో ఓడిపోతున్నామని తెలిసి నరేంద్ర మోడీ మతం పేరుతో రాజకీయాలు చేస్తున్నారని ప్రధాని స్థాయిని దిగజార్చుతున్నారని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ విమర్శించారు. శనివారం స్థానిక సిపిఐ కార్యాలయంలో పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆయా రాష్ట్రాల్లో జరుగుతున్న ఎన్నికల ప్రచారంలో ప్రజలను మభ్యపెట్టడానికి పచ్చి అబద్దాలు ఆడుతున్నారని, కులాన్ని మతాన్ని ఉపయోగించి ఓట్లు పొందాలని చూస్తున్నారని ఆయన విమర్శించారు. ఇండియా కూటమి అధికారంలోకి వస్తే ఎస్సీ ఎస్టీ బీసీ రిజర్వేషన్లు ముస్లింలకు ఇస్తారని చెప్పడం దారుణమన్నారు. చివరకు ఏ స్థాయిలో మాట్లాడుతున్నారంటే కాంగ్రెస్ అధికారంలోకి వస్తే అయోధ్యలో రాముని విగ్రహాన్ని టెంట్లో వేస్తారని చెప్పడం ఇది ప్రధానికి తగునా అని అన్నారు. దేవాలయాలను బుల్డోజర్లతో కూలుస్తారని చెప్పడమంటే ఇంతకన్నా సిగ్గుచేటు ఏమైనా ఉందా అని మోడీని ప్రశ్నించారు. ఇలాంటి మాటల పై దేశంలో ఉన్న లౌకిక పార్టీలు, ప్రజాస్వామ్య శక్తులు మాట్లాడాలన్నారు.రాష్ట్రంలో వైసీపీ, టీడీపీ, జనసేన ముగ్గురు మోడీకి వంతపాడుతున్నారని రామకృష్ణ అన్నారు. చంద్రబాబు, పవన్, జగన్ లకు మోడీపై ప్రేమ లేదని, భయం ఉందని, ఏదో కేసు పేరుతో జైల్లో వేస్తారని భయం ఉందన్నారు. దానికి ఉదాహరణ ఢిల్లీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్ ఘటన కారణమన్నారు. కేంద్రంలో 30 లక్షల ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయని, ప్రభుత్వ రంగాన్ని పూర్తిగా బడా కార్పొరేట్ వ్యక్తులకు అమ్మివేసారన్నారు.

**దేశంలో పేదరికం తగ్గలేదు :** ధరలు తగ్గలేదు. ఏం సాధించారని మోడీని రామకృష్ణ సూటిగా ప్రశ్నించారు. దేశంలో మోడీ వ్యతిరేక పవనాలువీస్తున్నాయని, దీన్ని పక్కదారి పట్టించడానికి మత ఉన్మాదాన్ని మోడీ రెచ్చగొడుతున్నారని రామకృష్ణ తెలిపారు. వైయస్ రాజశేఖర్ రెడ్డి ఎన్టీ రామారావు లౌకిక వ్యవస్థ పై గట్టిగా ఉన్నారని, చంద్రబాబు జగన్మోహన్ రెడ్డి కూడా లౌకి వ్యవస్థ పరిరక్షణకై పోరాడాలని ఆయన కోరారు. భారతదేశ ఎన్నికల చరిత్రలో ఏనాడూ రాష్ట్రంలో ఎన్నికల అనంతరం జరుగుతున్న ఘటనలు ఎప్పుడూ లేవన్నారు. వాస్తవంగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పోలీసుల సాయంతో ఎన్నికలు నిర్వహించాలని ప్రతిపక్షాలను భయపెట్టాలని చూశారన్నారు కానీ ఎన్నికల కమిషన్ పారదర్శంగా అమలు చేసి డీజీపీను ఐజి చివరకు ఐఏఎస్లను కూడా బదిలీ చేసిందని ఆయన గుర్తు చేశారు. గోదావరి

- 7లో

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసిన బీజేపీ ఎమ్మెల్యేలు

- రైతు సమస్యలు, ధాన్యం కొనుగోళ్లపై చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి
- సీఎంను కలిసిన వారిలో మహేశ్వర్ రెడ్డి, రామారావు పటేల్, రాకేశ్ రెడ్డి
- సీఎం రేవంత్ రెడ్డిపై ఆర్జీవీ ఆసక్తికర ట్వీట్



**హైదరాబాద్,మే 18 (వార్తాప్రభ) :** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని బీజేపీ ఎమ్మెల్యేలు సచివాలయంలో కలిశారు. ముఖ్యమంత్రిని కలిసిన వారిలో బీజేపీ శాసన సభా పక్ష నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి, ఎమ్మెల్యేలు రామారావు పటేల్, పైడి రాకేశ్ రెడ్డిలు ఉన్నారు. రైతు సమస్యలు, ధాన్యం కొనుగోళ్లపై చర్యలు తీసుకోవాలని వారు ముఖ్యమంత్రిని కోరారు.

**సాగునీటి శాఖపై రేవంత్ రెడ్డి సమీక్ష :** సాగునీటి శాఖపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. సమీక్షలో మంత్రులు తుమ్మల నాగేశ్వర రావు, కొండా సురేఖ, ఉత్తమ్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు, డ్యామ్ సేఫ్టీ అథారిటీ నివేదికపై వారు చర్చించారు.

**సీఎం రేవంత్ రెడ్డిపై ఆర్జీవీ ఆసక్తికర ట్వీట్..** ప్రముఖ దర్శకుడు రామ్ గోపాల్ వర్మకు సినిమాల కంటే రాజకీయాలు, ఇతర విషయాలపై ఇంట్రెస్ట్ ఎక్కువగా ఉంటుంది. అందుకే రాజకీయనాయకులు, సెలబ్రిటీలపై వర్మ వివాదాస్పంద వ్యాఖ్యలు చేస్తూ వార్తల్లో నిలుస్తుంటారు. తాజాగా ఆర్జీవీ ఎక్స్ లో ఓ ట్వీట్ చేశాడు. "నా ప్రియమైన స్నేహితుడు, ఫైర్ క్రాకర్, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డిని కలిశాను" అంటూ సీఎం రేవంత్ రెడ్డితో కలిసి దిగిన ఫొటోను పోస్ట్ చేశాడు. ఈ పోస్ట్ కు నెటిజన్లు స్పందించారు. రేవంత్ రెడ్డి బయోపిక్ ఏమైన తీస్తున్నారా అంటూ కామెంట్లు చేశారు. శుక్రవారం దర్శకులు రామ్ గోపాల్ వర్మ, అనిల్ రావిపూడి, హరీశ్ శంకర్ సీఎం రేవంత్ రెడ్డిని కలిశారు. మే 19వ తేదీన నిర్వహించబోతున్న డైరెక్టర్స్ డే కు రావాల్సిందిగా ముఖ్యమంత్రిని కోరారు. రామ్ గోపాల్ వర్మ ఏపీలో వైసీపీకి మద్దతుగా ఉంటున్నారు. తెలంగాణలో



- 7లో

## స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద పటిష్ట భద్రతా ప్రమాణాలు పాటించాలి

- రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముకేశ్ కుమార్ మీనా
- జిల్లా కలెక్టర్, పోలీసు కమిషనర్ తో కలిసి ఏయూ పరిధిలోని స్ట్రాంగ్ రూమ్‌ల తనిఖీ



**ఈవీఎంలు భద్రపరిచిన స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద అన్ని రకాల భద్రతా ప్రమాణాలు పాటించాలని, పటిష్ట చర్యలు చేపట్టాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముకేశ్ కుమార్ మీనా పేర్కొన్నారు. అనుక్షణం అప్రమత్తంగా ఉండాలని, ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా జాగ్రత్త వహించాలని జిల్లా అధికారులకు సూచించారు. ఏయూ ఇంజనీరింగ్ కళాశాల పరిధిలో ఏర్పాటు చేసిన ఈవీఎంల స్ట్రాంగ్ రూమ్‌లను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డా. ఎ. మల్లికార్జున, పోలీసు కమిషనర్ డా. ఎ. రవిశంకర్ తో కలిసి శనివారం ఉదయం ఆయన పరిశీలించారు.**



**విశాఖపట్నం,మే 18 (వార్తాప్రభ) :** విశాఖపట్టణం పార్లమెంటుతో పాటు, ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించిన స్ట్రాంగ్ రూమ్‌లను తనిఖీ చేశారు. అక్కడ పరిస్థితులను గమనించారు. తలుపులకు వేసిన తాళాలను, వాటికున్న సీళ్లను సునిశితంగా పరిశీలించారు. అన్ని చోట్లా సీసీ కెమెరాలు ఉన్నాయా లేదా అన్ని రకాల జాగ్రత్తలు తీసుకున్నారా లేదా అనే అంశాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. తనిఖీ అనంతరం లాగ్ బుక్లో సంతకం చేశారు. మూడెంచల భద్రతను పాటించాలని, ఇక్కడి పరిస్థితులను నిరంతరం పర్యవేక్షించాలని కలెక్టర్ కు సూచించారు. అనధికార వ్యక్తులను స్ట్రాంగ్ రూమ్‌లు ఉన్న ప్రాంతంలోకి ఎట్టిపరిస్థితుల్లోనూ అనుమతించరాదని చెప్పారు. ఎలక్షన్ కమిషన్ నిబంధనల ప్రకారం అన్ని రకాల జాగ్రత్తలు వహించాలన్నారు. పర్యటనలో భాగంగా అక్కడి పరిస్థితులను, జిల్లా యంత్రాంగం తరపున చేపట్టిన చర్యలను సీఈవోకు కలెక్టర్, పోలీసు కమిషనర్ వివరించారు. ఆయన వెంట జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డా.ఎ. మల్లికార్జున, పోలీసు కమిషనర్ డా. ఎ. రవిశంకర్, జాయింట్ కలెక్టర్ కె. మయూర్ అశోక్, ఆయా నియోజకవర్గాల ఆర్వోలు, ఇతర అధికారులు ఉన్నారు.

## సీసాల్లో పెట్రోలు, డీజిల్ నింపొద్దు: ఎన్నికల సంఘం కీలక ఆదేశాలు



**వెలగపూడి, మే 18 (వార్తాప్రభ) :** ఏపీ ఎన్నికల నేపథ్యంలో రాష్ట్రంలోని పెట్రోలు బంకుల నిర్వాహకులకు ఎన్నికల సంఘం కీలక ఆదేశాలు జారీ చేసింది. సాధారణ ఎన్నికల నియామవళి ప్రకారం కంటెయినర్లు, సీసాల్లో పెట్రోలు, డీజిల్ నింపవద్దని సూచించింది. ఓట్ల లెక్కింపు తదుపరి చర్యలు పూర్తయ్యే వరకు వాహనాలకు మాత్రమే ఇంధనం నింపాలని ఆదేశించింది. పౌరసరఫరాలశాఖ ద్వారా రాష్ట్రంలోని పెట్రోల్, డీజిల్ బంకు యజమానులకు నోటీసులు అందాయి. అందులోని నిబంధనలు ఉల్లంఘిస్తే బంకు లైసెన్సు రద్దు చేస్తామని హెచ్చరించింది. ఈసీ, పౌరసరఫరాలశాఖ ఆదేశాలను యజమానులందరూ తప్పనిసరిగా పాటించాలని డీలర్ల సమాఖ్య అధ్యక్షులు రావి గోపాలకృష్ణ కోరారు.

## ఈఏపీ సెట్ ఫలితాలు విడుదల : టాప్ 10 ర్యాంకర్లు వీరే




**హైదరాబాద్,మే 18 (వార్తాప్రభ) :** తెలంగాణలో ఇంజినీరింగ్, అగ్రికల్చర్, ఫార్మసీ కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించిన ఈఏపీ సెట్ ఫలితాలు విడుదలయ్యాయి. ఫలితాలను విద్యా శాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం విడుదల చేశారు. ఇంజినీరింగ్ విభాగంలో 2,40,618 మంది విద్యార్థులు అగ్రికల్చర్, ఫార్మసీ విభాగాల్లో 91,633 మంది విద్యార్థులు హాజరయ్యారు. అగ్రికల్చర్, ఫార్మసీలో 89 శాతం, ఇంజినీరింగ్ విభాగంలో 74.98 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. ఇంజినీరింగ్, అగ్రికల్చర్, ఫార్మసీ కోర్సుల్లో మొదటి రెండు ర్యాంకులు ఏపీ విద్యార్థులు సాధించడం విశేషం.

**ఇంజినీరింగ్‌లో ర్యాంకులు..** మొదటి ర్యాంకు-ఎస్.జ్యోతిరాదిత్య(శ్రీకాకుళం-పాలకొండ) రెండో ర్యాంకు-హర్ష(కర్నూలు-పంచలింగాలు) మూడో ర్యాంక్-రిషి శేఖర్ శుక్లా(సికింద్రాబాద్-తిరుమలగిరి) నాలుగో ర్యాంకు-సందేశ్(హైదరాబాద్-మాదాపూర్) ఐదో ర్యాంకు-సాయి యశ్వంత్ రెడ్డి(కర్నూలు) ఆరో ర్యాంకు- పుట్టి కుశల్ కుమార్(అనంతపురం-ఆర్కేనగర్) ఏడో ర్యాంకు- హుండికర్ విదీత్(హైదరాబాద్-పుప్పాలగూడ) ఎనిమిదో ర్యాంకు-రోహన్(హైదరాబాద్-ఎల్లారెడ్డి గూడ) తొమ్మిదో ర్యాంకు-కొంతేమ్ మణితేజ(వరంగల్-ఘన్‌పూర్) పదో ర్యాంకు-ధనుకొండ శ్రీనిధి(విజయనగరం)

**అగ్రికల్చర్, ఫార్మసీలో ర్యాంకులు..** మొదటి ర్యాంకు-ప్రణీత(మదనపల్లె) రెండో ర్యాంకు-రాధాకృష్ణ(విజయనగరం) మూడో ర్యాంకు-శ్రీవర్షిణి(హనుమకొండ) నాలుగో ర్యాంకు-సాకేత్ రాఘవ్(చిత్తూరు) ఐదో ర్యాంకు- సాయి వివేక్(హైదరాబాద్-ఆసిఫ్‌నగర్) ఆరో ర్యాంకు-మహమ్మద్ అజాన్‌సాద్(హైదరాబాద్-నాచారం) ఏడో ర్యాంకు-వడ్లపూడి ముకేశ్ చౌదరి(తిరుపతి-వెంగమాంబపురం) ఎనిమిదో ర్యాంకు-భార్గవ్ సుమంత్(హైదరాబాద్-పేట్‌బషీరాబాద్) తొమ్మిదో ర్యాంకు-జయశెట్టి ఆదిత్య(హైదరాబాద్-అల్వీన్ కాలనీ) పదో ర్యాంకు-దివ్యతేజ(శ్రీసత్యసాయి జిల్లా-బలిజపేట)




# కొత్త ఎంపీలకు పార్లమెంటులో స్వాగత సన్నాహాలు

● ఈసారి అనుబంధ భవనంలో ఏర్పాట్లు ఢిల్లీ విమానాశ్రయం, రైల్వేస్టేషన్లలో కేంద్రాలు



**న్యూఢిల్లీ,మే 18 (వార్తాప్రభ) :** లోక్‌సభ ఎన్నికలు దశలవారీగా పూర్తవుతున్న నేపథ్యంలో నూతన ఎంపీలకు స్వాగతం పలికేందుకు కావాల్సిన ఏర్పాట్లపై అధికార యంత్రాంగం దృష్టి కేంద్రీకరించింది. నూతన పార్లమెంటు భవనం వెలుపల పునరభివృద్ధి పనులు కొనసాగుతుండడంతో అనుబంధ భవనంలో సభ్యులకు ఘన స్వాగతం లభించే అవకాశం ఉంది. అధికారిక వేడుకలకు వీలుగా నూతన పచ్చిక బయళ్లను తీర్చిదిద్దడం, విగ్రహాలను వేరేచోటకు తరలించడం, ఎంపీలు తమ వాహనాల నుంచి దిగి బ్యాటరీ వాహనాల్లోకి మారే ప్రదేశాలను కేటాయించడం వంటివి ప్రస్తుతం కొనసాగుతున్నాయి. దీంతో మునుపటి మాదిరిగా వర్తులాకార భవనం (ప్రస్తుత సంవిధాన్ సదన్)లో కాకుండా అనుబంధ భవనంలో ఎంపీలను స్వాగతించనున్నారు. దిల్లీలోని రాష్ట్ర ప్రభుత్వాల అతిథి గృహాల్లో, 'వెస్టర్న్ కోర్ట్ హాస్టల్ కాంప్లెక్స్'లో లోక్‌సభ నూతన సభ్యులకు తాత్కాలిక వసతి కల్పిస్తారు. మాజీ సభ్యులు తమ అధికారిక నివాసాలు ఖాళీ చేసేందుకు కొంత గడువు ఉంటుంది. వాటికి అవసరమైన మరమ్మతులతో ఆ తర్వాత మెరుగులు దిద్ది, కొత్తవారికి కేటాయిస్తారు.

**4 నుంచే సభ్యులు వచ్చే అవకాశం..** జూన్ 4న ఓట్ల లెక్కింపు జరగనుండడంతో ఆరోజు సాయంత్రం నుంచే నూతన సభ్యులు దిల్లీకి చేరుకుంటారని భావిస్తూ లోక్‌సభ సచివాలయం తగిన ఏర్పాట్లు చేస్తోంది. పార్లమెంటు భవనంలో ప్రవేశానికి, వివిధ సదుపాయాలు పొందడానికి అవసరమైన స్మార్ట్‌కార్డుల కోసం నూతన సభ్యులు వేర్వేరు దరఖాస్తులు నింపాల్సి ఉంటుంది. వాటిని స్వీకరించి, వారిని ఫోటో తీసేందుకు బాంకెట్ హాల్లో, ఇతర గదుల్లో ప్రత్యేక బూత్‌లు ఏర్పాటు చేస్తున్నారు. దిల్లీ విమానాశ్రయం, రాజధానిలోని వివిధ రైల్వేస్టేషన్లలో ఆహ్వాన కేంద్రాలు ఉంటాయి. కొత్త సభ్యులను అక్కడి నుంచి పార్లమెంటు భవనానికి తీసుకువెళ్తారు. వారికి కొత్త ఫోన్ కనెక్షన్లు, వాహనాల ఫాస్టాగ్ స్టిక్కర్లు, నూతన బ్యాంకు ఖాతాలు, దౌత్యపరమైన పాస్‌పోర్టులు, అధికారిక ఈ-మెయిల్ ఖాతాలు, కేంద్ర ప్రభుత్వ ఆరోగ్య పథకంలో సభ్యత్వం వంటివి ఇచ్చేందుకు అధికారులు సన్నాహాలు చేస్తున్నారు.

## వేసవి విజ్ఞాన శిబిరంలో సంగీతం తరగతులు ప్రారంభం



**విజయవాడ,మే 18 (వార్తాప్రభ) :** స్థానిక గవర్నర్ పేట, బందర్ రోడ్, విజయవాడ నందు గల ఠాగూర్ స్మారక గ్రంథాలయం నందు సరస్వతీ సామ్రాజ్యం ఆధ్వర్యంలో యం.దివ్య మాధురి చే సంగీతం తరగతులు ప్రారంభించటం జరిగినది. సరళి స్వరాలు అనే అధ్యాయం తో తరగతులు ప్రారంభం అయినవి. ఈ సందర్భంగా మాధురి మాట్లాడుతూ సరళి స్వరాలు అంటే ఏమిటి? సంగీతంలో వాటి ప్రాముఖ్యత మొదలగు విషయాలు తెలపటం జరిగినది. వీటితో పాటు పంచ స్థాయులు, సరళి స్వరాలు ఎలా రాయాలి అనే విషయాలు తెలిపారు.నోటేషన్ అనేది రాయాలి అన్నారు. నొటేషన్ యొక్క అవశ్యకత తెలిపారు. స్థాయులు మధ్య, తారా, మంద్ర, అనుమంద్ర, అతితార మొదలగు స్థాయులు గురించి వివరించారు, సప్త స్వరాలు పలికే విధానం తెలిపారు.ఈ కార్యక్రమంలో భాగంగా స్వరాలను విద్యార్థుల చేత పలికించి, సాధన చేయించారు తరగతిలో సాధన కాకుండా ఇంటి దగ్గర కూడా సాధన చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్ధిని, విద్యార్థులు, గ్రంథాలయ అధికారిణి కె. రమాదేవి, సిబ్బంది పాల్గొన్నారు.

## వారు అలా! వీరు ఇలా ! ఫలితం ?



**విస్సన్నపేట,మే 18 (వార్తాప్రభ) :** వైసీపీ ప్రభుత్వాన్ని ఓడించాలనే లక్ష్యంగా ఎంప్లాయిస్ వర్గంలో కొందరు యాంటీ ఓటింగ్ వేయడం జరిగింది అనేది సర్వత్ర తెలిసిందే. సమయానికి జీతాలు ఇవ్వలేకపోయారు తాము ఇబ్బందులు పడ్డాం అలాంటి ఇబ్బందులు ఎప్పుడూ కూడా రాకూడదు అనే ఆలోచనతో కొందరు అగట్టుకు వెళితే మరికొందరు టిడిపి అధికారంలోకి వస్తే ప్రస్తుతం వైఎస్ జగన్మోహన రెడ్డి అందించే పథకాలను మించి టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు తమ మేనిఫెస్టోలో పొందుపరచడం జరిగిందని ఎంత సంపద సృష్టించిన కూడా వైసీపీ ప్రభుత్వమును మించి డబల్, ట్రిబుల్ స్థాయిలో పథకాలను అందించాలంటే తమ జీతాలు ఎ నెలలో వేస్తారో అనే అనుమానంతో మరికొందరు గుడ్డి కన్ను కన్నా మెల్లకన్నే నయం అన్న సామెత ఆధారంగా ఈ గట్టు వైపున వైసీపీకి వోట్ చేసినట్లు కొందరు అంచనా వేస్తున్నారు. విసన్నపేటలో అంబేద్కర్ సెంటర్ లో శుక్రవారం రాత్రి ఒక ఉపాధ్యాయుని కలిసిన సమయంలో తాను తమ ధర్మపత్ని( టీచర్ ) ఇద్దరము కూడా టిడిపికే ఓటు వేయటం జరిగిందని చెప్పడం జరిగింది. మిగిలిన రంగాలలో ఉన్న ఉద్యోగులు కొందరు ఎందరో పేదలకు నవరత్న పథకాలను సమయానుకూలంగా అందిస్తున్న వైసీపీ ప్రభుత్వం తమకు ఒక నెల ఆలస్యంగా జీతం వేసిన ఇబ్బంది ఏముంది అని అనుకున్న వారు కూడా ఉన్నారని కొందరు అనుకుంటున్నారు.

## శాఖ గ్రంథాలయంలో సమ్మర్ క్యాంప్

● చిన్నారులకు విద్యార్థులకు వివిధ విద్యాంశాలు, ఆటలలో శిక్షణ





**విజయవాడ,మే 18 (వార్తాప్రభ) :** చిత్త రంజన్ గ్రేడ్-2 శాఖ గ్రంథాలయం సత్య నారాయణ పురం నందు శనివారంన, 3 వ రోజు కొనసాగుతున్న సమ్మర్ క్యాంప్ లో మొదటిగా చిన్నారులచే నీతి కథలు చదివించడం, చెప్పించడమైనది. తదుపరి రిటైర్డ్ బాంక్ మేనేజర్ టి. సుబ్బన్న మేథమెటిక్స్ మరియు స్పోకెన్ ఇంగ్లీష్ లో శిక్షణ ఇవ్వడమైనది. తదుపరి రిటైర్డ్ లెక్చరర్ బి. సావిత్రి తెలుగు పద్యాలు, శ్లోకాలలో మరియు తెలుగు డిక్టేషనన్ లో శిక్షణ ఇవ్వడమైనది. గ్రంథాలయ అధికారి పి. సంపత్ కుమార్ పుస్తక పఠనం ప్రాముఖ్యత గురించి మాట్లాడుతూ పుస్తక పఠనం చేయడం వలన భాష పై పట్టు పెరుగుతుందని అన్నారు. బుక్ రీడింగ్ వలన క్రొత్త క్రొత్త పదాలకు అర్థం తెలుసుకోవచ్చుని అన్నారు. పది సంపద పెరిగి మీ సంభాషణా నైపుణ్యం పెరుగుతుందని అన్నారు. రాత నేర్పుగా ఉంటుందని, విభిన్న రచనా శైలికి అవకాశం ఉంటుందని అన్నారు. కావున విద్యార్థులు వేసవి శిక్షణా తరగతులను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. తదుపరి చిన్నారులు చెస్, క్యారమ్స్ తదితర ఆటలలో ఉత్సాహంగా పాల్గొనడమైనది.

## యాదవ విద్యార్థులకు ప్రతిభ పురష్కారాలు

● పదవ తరగతి లో 475 ఆపైన మార్కులు గల విద్యార్థులు వెంటనే నమోదుచేసుకోండి -మయూరి శ్యామ్ యాదవ్..



**గూడూరు,మే 18 (వార్తాప్రభ) :** ఉమ్మడి నెల్లూరు జిల్లాలో ఉన్న గూడూరు , నాయుడుపేట,సూళ్లూరుపేట మరియు వెంకటగిరి నియోజకవర్గంలో పదవ తరగతి లో ప్రతిభ కనబర్చిన యాదవ విద్యార్థిని, విద్యార్థులకు ప్రతిభ పురస్కారాలు ఈనెల 26వ తేదీన నెల్లూరు నగరంలోని అపోలో ఆసుపత్రి ఎదురుగా ఉన్న జెట్టి శేషారెడ్డి విజ్ఞాన కేంద్రం నందు యాదవ ఎంప్లాయిర్స్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అందజేయటం జరుగునని మయూరి శ్యామ్ యాదవ్(బండి శ్యామ్ సుందరరావు) ఒక ప్రకటనలో తెలియచేశారు. పదవ తరగతి ఫలితాలలో 475 ఆపైన మార్కులు సాధించిన యాదవ విద్యార్థులు వారి మార్కులిస్టు ను 9948606664, 9705800794 నెంబర్లకు వాట్సప్ చేసి నమోదుచేసుకోవలని తెలిపారు. ఈ అవకాశాన్ని యాదవ విద్యార్థులు సద్వినియోగం చేసుకుని ఈ నెల 26వ తేదీన ఉదయం 8 గంటలకు జరిగే ఈ ప్రతిభ పురస్కారాల కార్యక్రమంలో పాల్గొని జయప్రదం చేయవలసిందిగా ఆయన కోరారు.

## వాసవి మాత జయంతి కార్యక్రమ భారీ ర్యాలీ



**విస్సన్నపేట,మే 18 (వార్తాప్రభ) :** స్థానిక మండలంలో వాసవి మాత జయంతి కార్యక్రమంలో భాగంగా భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య ప్రముఖులు వందలాదిమంది పాల్గొన్నారు.

## ఎన్నికల కమిషన్ ఆదేశాలు వెంటనే అమల్లోకి తీసుకురావాలి - కనకమేడల రవీంద్ర కుమార్



**అమరావతి,మే 18 (వార్తాప్రభ) :** రాష్ట్రంలో పోలింగ్ తర్వాత జరిగిన ఘటనలపై ఎన్నికల కమిషన్ ఆదేశాలు వెంటనే అమల్లోకి తీసుకురావాలని ఏపీ ప్రభుత్వాన్ని టీడీపీ నేత రవీంద్రకుమార్ కోరారు. ఒకవైపు ఈసీ రాష్ట్ర ఉన్నతాధికారులపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నా మరోవైపు అధికార పార్టీ కార్యకర్తలకు, నాయకులకు కొందరు స్థానిక పోలీసులు ఇంకా సహకారం అందిస్తున్నారని చెప్పారు. తాడిపత్రితో తనకు సంబంధం లేకపోయినా రాజంపేట డీఎస్పీ చైతన్య చేస్తున్న అక్రమ దాడులపై ఏపీ డీజీపీ హరీశ్ కుమార్ గుప్తా స్పందించి వెంటనే తగిన యాక్షన్ తీసుకోవాలని డిమాండ్ చేశారు. పోలింగ్ రోజు నుంచి అనేక ప్రాంతాల్లో హింసాత్మక ఘటనలు జరుగుతున్నా కేవలం మూడు నాలుగు ప్రాంతాల్లోనే అల్లర్లు జరుగుతున్నాయని పోలీసులు చెబుతున్నారని మండిపడ్డారు. ఉత్తరాంధ్రలో కూడా తెలుగుదేశానికి ఓటు వేశారని వైసీపీ రౌడీ మూకలు దాడులు చేస్తున్నారు. వారిపై తక్షణం క్రిమినల్ కేసులు నమోదు చేసి నిందితులను అరెస్టు చేయాలని కోరారు. సీఎస్ జవహర్ రెడ్డి, డీజీపీలపై ఎన్నికల సంఘం ఆగ్రహం వ్యక్తం చేయడంతో సరిపెట్టకుండా ఇరువురిపై చర్యలు తీసుకోవాలని కోరారు. గతంలో ఇచ్చిన చాలా ఫిర్యాదులపై ఈసీ సమయానుకూలంగా స్పందించి ఉంటే కొంత వరకు వైసీపీ దౌర్జన్యాన్ని నివారించగలిగే వారని తెలిపారు. రాష్ట్రంలో పోలింగ్ ప్రశాంతంగా జరపడంలో అధికార యంత్రాంగం విఫలం అవ్వడానికి కారణమన్నారు. ప్రభుత్వం ఎన్నికల నిర్వహణ విషయంలో పలు అంశాల్లో సీఎస్ ద్వారా జోక్యం చేసుకోవడమేనని చెప్పారు. పల్నాడు జిల్లాలో మారణాయుధాలతో అధికార వైఎస్సార్సీపీ నేతలు, గూండాలు నడిరోడ్డుపై పరేడ్ చేసినా, దాడులు చేస్తారనే సమాచారం ఇచ్చినా పోలీసు యంత్రాంగం, ఉన్నతాధికారులు స్పందించపోవడం అంటే ప్రభుత్వమే హింసను ప్రోత్సహించినట్లుగా కనిపిస్తోందన్నారు. రాయలసీమ నాలుగు జిల్లాలతో పాటు పల్నాడులో మరింత కట్టుదిట్టమైన భద్రతా చర్యలు తీసుకోవడంతోపాటు కేంద్ర బలగాల సంఖ్య పెంచాలని కోరారు. పల్నాడు, తిరుపతి, తాడిపత్రి తరహా హింసాత్మక ఘటనలు, తెలుగుదేశం కార్యకర్తలు, సానుభూతి పరులపై దాడులు విస్తరించకుండా ముందస్తు జాగ్రత్తలు చేపట్టాలని ఏపీ ప్రభుత్వాన్ని కనకమేడల రవీంద్ర కమార్ కోరారు.

## పెడన లో ఘనంగా ప్రారంభమయిన శ్రీ వాసవీ జయంతి ఉత్సవాలు





**పెడన,మే 18 (వార్తాప్రభ) :** పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో శ్రీ వాసవి జయంతి మహోత్సవాలు ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు డా. కొల్లూరి చిన్న పర్యవేక్షణలో ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా గణపతి పూజ, గోపూజ శ్రీ వాసవి మాతకు 18 రకాల ద్రవ్యములతో విశేష అభిషేకములు శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి హోమం కార్యక్రమాల్లో తమ్మన లలిత శంకర్ అన్నపూర్ణ దంపతులచే శ్రీ వాసవి క్షేత్రం ప్రధాన అర్చకులు స్వర్ణ సాయిబాబు అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. పట్టణ శ్రీ వాసవి మహిళా మండలి వారి ఆధ్వర్యంలో వందమంది మహిళలు శ్రీ వాసవి మాతకు పిండి జ్యోతులతో హారతులు ఇచ్చారు. ఈ వాసవి మాత ఉత్సవ విగ్రహాన్ని ఉయ్యాలలో ఉంచి ఉంజల్ సేవ నిర్వహించి భక్తి పాటలను ఆలపించారు. పట్టణ ఆర్యవైశ్య సంఘం గౌరవ అధ్యక్షులు తమ్మన వెంకట సుబ్బారావు కుమారులు తమ్మన లీలా వెంకట శివరాం ప్రసాద్, తమ్మన లలితాశంకర్ ఈరోజు ఉభయ దాతలుగా ఉన్నారు. అధిక సంఖ్యలో విచ్చేసి శ్రీ వాసవి మాతను దర్శించుకున్న భక్తులకు పట్టణ ఆర్యవైశ్య సంఘం వారు తీర్థ ప్రసాదములను అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు డా. కొల్లూరి చిన్న గౌరవ అధ్యక్షులు తమ్మన వెంకట సుబ్బారావు ఉత్సవాల కమిటీ కన్వీనర్ కొల్లూరి రాధాకృష్ణ గుప్తా ఆర్థిక సలహాదారులు సమయమంతుల ముత్యాలరావు కార్యదర్శి జవాజి నాగు పెడన మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు కొత్త ఫని భూషణరావు కృష్ణాజిల్లా ఆర్యవైశ్య యువజన సంఘం ఉపాధ్యక్షులు చిలకల బాలాజీ సభ్యులు ఉదయగిరి గోపాల్ శ్రీ వాసవి మహిళా మండలి గౌరవ సలహాదారులు కొమ్మూరి శారద కొల్లూరి మంజులత గౌరవ అధ్యక్షురాలు కొమ్మూరి సుధారాణి అధ్యక్షురాలు తమ్మన లక్ష్మీ తాయారు కార్యనిర్వాహక అధ్యక్షురాలు కొమ్మూరి విజయదుర్గ ప్రధాన కార్యదర్శి మామిడి సావిత్రి కార్యవర్గ సభ్యురాలు కొల్లూరి పద్మ తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారులకు వృద్ధులకు , యాచకులకు పాదరక్షలు పంపిణీ





**హనుమాన్ జంక్షన్,మే 18 (వార్తాప్రభ) :** మమతల పందిరి సేవా సమితి ఆధ్వర్యంలో 97 వ సేవ కార్యక్రమంగా బాపులపాడు మండంల వీరవల్లీ , హనుమాన్ జంక్షన్ ప్రాంతాల్లో అంగన్వాడీ చిన్నారులకు వృద్దులకు , యాచకులకు పాదరక్షలు పంపిణీ చేసారు. ఈ సందర్భంగా మమతల పందిరి సేవా సమితి వ్యవస్థాపకులు లంక రమేష్ మాట్లాడుతూ మానవ సేవే మాధవ సేవ గా భావించి ఈ సేవా కార్యక్రమాలు చేస్తున్నమని అన్నారు. ఫేస్ బుక్ గ్రూప్ ద్వారా సభ్యులంతా కలసి ఏదైనా సేవ కార్యక్రమాలు చేయాలన్న ఉద్దేశంతో ఇప్పటి వరకు 96 సేవ కార్యక్రమాలు చేశామని వెల్లడించారు. ప్రతి ఒక్కరికీ సాయం చేయాలని ఈ సంస్థ ప్రారంభించటం జరిగిందని వివిధ ప్రాంతాలకు చెందిన వారు సభ్యులుగా వున్నారని వివరించారు. ఉన్నవాళ్లు లేని వాళ్లకు సాయం చేయాలన్నా తలంపుతో తమ సంపాదనలో కొత్తభాగం సేవ కార్యక్రమాలకు వెచ్చించడం జరిగిందని ఉపాధ్యాక్షుడు వీసం శ్రీనివాస్ తెలిపారు. అన్నదానం, వస్త్ర దానం, చలివేంద్రాలు ఇలా అనేక కార్యక్రమాలు చేశామని ఎవ్వరు చేయని విధంగా ఈ సారి పాదరక్షలు పంపిణి చేయడం జరిగిందని ఈడ్పుగంటి విజయలక్ష్మీ, అనురాధ కొడాలి చెప్పారు. తమ గ్రూప్ లో 4200 మంది సభ్యులుగా వున్నారని భవిష్యత్తు లో మరిన్ని సేవ కార్యక్రమాలు చేస్తామని మమతల పందిరి సేవా సభ్యులు పడమట రామకృష్ణ స్పష్టం చేసారు. నిరుపేదలకు చెప్పులు పంపిణీ చేయాలని ఆలోచన అభినందనీయమని మమతల పందిరి సేవాసమితి ద్వారా మరిన్ని సేవా కార్యక్రమాలు చేయాలని వైష్ణవి రామకృష్ణ అన్నారు. సేవే పరమావధిగా భావించి తాము ఇలాంటి కార్యక్రమాలు చేస్తున్నామని, సభ్యుల సహకారంతో అన్ని కార్యక్రమాలను విజయవంతంగా చేయడం జరిగిందన్నారు ఈ కార్యక్రమంలో మమతల పందిరి సేవా సమితి వ్యవస్థాపకులు లంక రమేష్, వైష్ణవి రామకృష్ణ, అడ్మిన్ టీమ్ ఈడ్పుగంటి విజయలక్ష్మి, అనురాధ కొడాలి, రత్నకుమారి పసుమర్తి, పటమట రామకృష్ణ, రాధా మేక, శ్రీనివాస్, నిమ్మగడ్డ ఉమామహేశ్వరరావు, లంక వర్షిత, పొనుకొల్లు తేజ, నిమ్మగడ్డ ఉమామహేశ్వరరావు ఇతర సభ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా మండపాక సుబ్బు పుట్టినరోజు వేడుకలు..





**కాకినాడ,మే 18 (వార్తాప్రభ) :** నారా లోకేష్ యువజన ఫౌండేషన్ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో కాకినాడ టిడిపి ఇన్చార్జి కొండబాబు,గుణ్ణం చంద్రమౌళి ఆశీస్సులతో ఫౌండేషన్ రాష్ట్ర అధ్యక్షులు కాకినాడ తెలుగుదేశం పార్టీ మాజీ ఉపాధ్యక్షులు అన్నా ఎన్టీఆర్ జనార్ధన్ క్యారేజ్ వ్యవస్థాపకులు మండపాక సుబ్బు పుట్టినరోజు వేడుకలు ఫౌండేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు చెరుకూరి సాయిరామ్ వర్మ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా అభిమానులు సుబ్బును భారీ గజమాలతో సత్కరించారు. ఫౌండేషన్ మహిళా ప్రధాన కార్యదర్శి పులి పద్మ కుమారి ఆధ్వర్యంలో కేకు కట్ చేసి ప్రత్తిపాడు నియోజకవర్గ అధ్యక్షులు కడప జగదీష్,తాళ్లూరు మోహన్ ఆధ్వర్యంలో పేదలకు స్వీట్లు వృద్ధులకు పండ్లు,బాటసారులకు గ్లూకోజ్ ప్యాకెట్లు పంపిణీ చేశారు. సుబ్బరామయ్య ఆధ్వర్యంలో అంగన్వాడి సెంటర్లో కేక్ కట్ చేసి పిల్లలకు పుస్తకాలు పలుకలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సుబ్బు, సాయిరాం వర్మ మాట్లాడుతూ ఆర్భాటాలకు లేకుండా ఫౌండేషన్ ఆధ్వర్యంలో రాష్ట్ర మంతటా పలు సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. సుబ్బు మరింత ఉత్సాహంగా పలు సేవా కార్యక్రమాలలో పాల్గొనాలని ఆకాంక్షించారు.ఫౌండేషన్ కు అండగా ఉంటున్న ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో భాగంగా అన్న జనార్ధన్ కేరేజ్ ద్వారా 720వ రోజు పేదలకు భారీ ఎత్తున అన్నదానం చేశారు. వికలాంగులకు , బియ్యం, నిత్యావసర వస్తువులు అందజేశారు.కార్యక్రమంలో మండపాక నాగబాబు రాధాకృష్ణ,అడపా జగదీష్, కర్రి వీరబాబు, పుల్లా బ్రదర్ కాశీ, రబ్బాని, సుబ్బు ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు పర్యావరణ పరిరక్షణపై అవగాహన



**కాకినాడ,మే 18 (వార్తాప్రభ) :** జిల్లా కేంద్ర గ్రంథాలయం - కాకినాడలో శనివారం నిర్వహించిన వేసవి విజ్ఞాన శిబిరము కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థిని, విద్యార్థులచే ఉదయం 8 గంటల నుండి 9 గంటల వరకు పుస్తక పఠనం కార్యక్రమం నిర్వహించడం జరిగినది. 9 గం.ల నుండి 10 గం.ల వరకు ఉపాధ్యాయులు ఎం.సత్య బాల విద్యార్థులకు కమ్యూనికేషన్స్ స్కిల్స్ బోధించడం జరిగినది. 10 నుండి 10:10 వరకు విరామం. 10:10 గం.ల నుండి 10:45 గం.ల వరకూ ఉపాధ్యాయులు కేసరి శ్రీనివాస్ విద్యార్థులకు పర్యావరణ పరిరక్షణ గురించి బోధించడం జరిగినది. 10:45 గం.ల నుండి 11:30 గం.ల వరకూ విశ్రాంత ఉపాధ్యాయులు బి.సూర్యనారాయణ విద్యార్థులకు పేపర్ క్రాఫ్ట్ వర్కు నేర్పించడం జరిగినది. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి విఎల్ఎన్ఎస్ వి.ప్రసాద్, జిల్లా కేంద్ర గ్రంథాలయ ఉప గ్రంథాలయాధికారి ఇన్చార్జి కె. కిషోర్, జిల్లా కేంద్ర గ్రంథాలయ సిబ్బంది డి. రవి కుమార్,జి. దుర్గా ప్రసాద్,ఎవిఎస్.నాగేంద్ర కుమార్ పాల్గొనడం జరిగినది.

## మేమేమి చేసాము పాపం అంటున్న గృహ నిర్మాణదారులు



**విస్సన్నపేట,మే 18 (వార్తాప్రభ) :** స్థానిక మండలంలో గృహ నిర్మాణదారులు మేరువా మట్టికి అనుమతులు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని భవన నిర్మాణ యజమానులు తమ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మెరువ మట్టి సరఫరా కాకపోవటంతో భవన నిర్మాణ కార్మికులు అయినా తాపీ పని రాడ్ బెండింగ్ ఇసుక సరఫరాదారులు కార్పెంటర్లు పెయింటర్లు తదితరులు దిక్కు తోచని స్థితిలో ఉన్నట్లు తెలుస్తోంది ఇంటి నిర్మాణాలకు యుద్ధ ప్రాతిపదికన మేరువా సరఫరాకు అనుమతులు ఇవ్వాలని సర్వత్ర కోరుతున్నారు. సరిహద్దుదారులు తమ భవనాలు కూలిపోతాయని భయభవంతులు కావడం కొసమెరుపుగా చెప్పుకోవచ్చు.

## తెలంగాణ కామన్ ఎంట్రెన్స్ టెస్ట్ లో వికాస్ ర్యాంకర్లు వీరే





**విస్సన్నపేట,మే 18 (వార్తాప్రభ) :** తెలంగాణ ప్రభుత్వం నిర్వహించిన ఇంజనీరింగ్ మరియు అగ్రికల్చరల్ కామన్ ఎంట్రన్స్ టెస్ట్ లో వికాస్ విద్యార్థులు ర్యాంకులు సాధించినట్లు వికాస్ విద్యాసంస్థల అధినేత నరెడ్ల నర్సిరెడ్డి మీడియా సమావేశంలో తెలిపారు. 43 27 ర్యాంకు లంకే ఆకాష్, తోట సాయి శ్రీరామ్ 10 95 అగ్రికల్చర్ ఎంట్రన్స్ టెస్టు నందు ర్యాంకులు సాధించారని చెప్పారు. వారికి బోధనా సిబ్బందికి ఆయన అభినందనలు తెలిపారు.



# ఘనంగా కాసాని వీరేష్ ముదిరాజ్ జన్మదిన వేడుకలు

**నిజాంపేట్ మే 18 (వార్తాప్రభ)**: బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర యువ నాయకులు, ముదిరాజ్ సంఘం రాష్ట్ర కార్యదర్శి, కాసాని వీరేష్ ముదిరాజ్ జన్మదిన వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ జన్మదిన వేడుకలకు డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ హాజరై ఆయనను శాలువాతో సత్కరించారు. అనంతరం మొక్కను బహుకరించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఘనంగా శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి జయంతి వేడుకలు



**నిజాంపేట్ మే 18 (వార్తాప్రభ)** : నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ పరిధి ప్రగతి నగర్ శ్రీ పట్టాభి రామాంజనేయ స్వామి ఆలయంలో ఆర్యవైశ్య కుల దేవత అయిన శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి జయంతి సందర్భంగా శనివారం ప్రగతి నగర్ ఆర్యవైశ్య కుటుంబ సభ్యులు ఆధ్వర్యంలో నిర్వహించిన కుంకుమార్చన, అమ్మవారికి ప్రత్యేక పూజలో డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, ప్రగతి నగర్ సాయిబాబా ఆలయ కమిటీ చైర్మన్ చాలా సుధీర్ రెడ్డి పాల్గొన్నారు.

# బి ఎన్ వి వై ట్రస్ట్ ద్వారా ఆర్థిక సహాయం...



**కూకట్ పల్లి,మే18 (వార్తాప్రభ)**హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని శ్రీరామ్ నగర్ లో నివసించే నిరుపేద కుటుంబానికి చెందినటువంటి రామయ్య అనే వ్యక్తి ప్రమాద శాతం తన అర్థ బాడి చర్మం కాలిపోయింది. విషయాన్ని తెలుసుకున్న బి ఎన్ వి వై ట్రస్ట్ నిర్వాకులు ట్రస్ట్ ద్వారా వారికి ఆర్థిక సహాయంను శనివారం అందజేశారు. బి ఎన్ వి వై ట్రస్ట్ చైర్మన్ బిఎన్ వీరూ యాదవ్ 20వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేసి అంతేకాకుండా వారి యొక్క కుటుంబ స్థితిగతులను తెలుసుకున్నారు. అలాగే అతను త్వరగా కోలుకోవాలని ఆరోగ్యంగా ఉండాలని ఆకాంక్షించారు.

# పార్టీ కార్యకర్తను పరామర్శించిన కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్.



**కూకట్ పల్లి మే18 (వార్తాప్రభ)**:అనారోగ్యానికి గురైన పార్టీ కార్యకర్తను కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ పరామర్శించారు. బోయిన్పల్లి దుబాయ్ గేట్ కి చెందిన అబ్దుల్ అస్లాం కాంగ్రెస్ పార్టీ కార్యకర్త ఇతని తండ్రి అబ్దుల్ సత్తార్ కాంగ్రెస్ పార్టీలో సీనియర్ కార్యకర్తగా కొనసాగారు. సత్తార్ కు ఇటీవల గుండెపోటు రావడంతో ప్రైవేట్ హాస్పిటల్ లో చికిత్స పొంది శనివారం తన నివాసానికి చేరుకున్నారు. విషయం తెలుసుకున్న బండి రమేష్ సత్తార్ ఇంటికి వెళ్లి అతన్ని పరామర్శించారు. త్వరగా కోలుకోవాలని ఎప్పటి మాదిరిగా ఆరోగ్యకరమైన జీవితాన్ని గడపాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా సత్తార్, రమేష్ కి కృతజ్ఞతలు తెలియజేశారు. మున్సిపల్ ఎక్స్ వైస్ చైర్మన్ లక్ష్మణ్, నాయకులు రాజేందర్ డివిజన్ ప్రెసిడెంట్ మల్లికార్జున్, విజయ కాంత్ రెడ్డి, శ్రీరాములు , ఆనందబాబు, అస్లాం తదితరులు పరామర్శించిన వారిలో ఉన్నారు.

# వైభవోపేతంగా శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి మహోత్సవాలు...

**కూకట్ పల్లి, మే 18 (వార్తాప్రభ)**:శేర్లింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని ఆల్విన్ కాలనీ డివిజన్ లోని శ్రీ నల్లపోచమ్మ దేవాలయంలో నిర్వహించిన శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వారి ఆరాధన మహోత్సవాలు శనివారం ఘనంగా జరిగాయి. ఆరాధన మహోత్సవాలకు శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జగదీశ్వర్ గౌడ్, స్థానిక కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు ఒట్టిముక్కల వెంకటేశ్వరరావులు ముఖ్య అతిధులుగా హాజరై ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం జరిగిన అన్న సమారాధన కార్యక్రమాలలో పాల్గొన్నారు. ఈ మహోత్సవాలను స్థానిక నాయకులు మానేపల్లి గోపిచారి, బండోజు నరసింహ చారి, ఎ.ఎస్.ఆర్ రమేష్ చారి, కమ్మరి రామకృష్ణ చారిల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్, అనిల్ రెడ్డి, సందీప్ ముదిరాజ్, వెంకట్ నాయక్, షౌకత్ అలీ మున్నా, నవీన్ రెడ్డి, అనిల్ యాదవ్, నాగేషగౌడ్, పోశెట్టిగౌడ్, ఫారూఖ్, బాబునాయక్, పదయ్య, తదితరులు పాల్గొన్నారు.



# పలు ఆలయాలలో పూజా కార్యక్రమాలు నిర్వహించిన మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి







**కుత్బుల్లాపూర్ మే 18 (వార్తాప్రభ)**: వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి పుట్టినరోజు సందర్భంగా శనివారం మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి సుభాష్ నగర్, సూరారం కాలనీ లలో వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయాలలో ఆ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం సుభాష్ నగర్ లో శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో పాల్గొని స్వామి వారి ఆశీస్సులు పొందారు అదేవిధంగా అపురూప కాలనీ శ్రీ సద్గురు సాయినాథుని ఆలయ 25వ వార్షికోత్సవ వేడుకల్లో పాల్గొని సాయినాధునికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు చేశారు.

# జూన్ 8న చేప ప్రసాదం పంపిణీ

## ఏర్పాట్లు చేస్తున్న నిర్వాహకులు



**హైదరాబాద్:మే 18 :(వార్తా ప్రభ ప్రతినిధి)** హైదరాబాద్‌లోని ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో జూన్ 8 నుంచి చేప ప్రసాదం పంపిణీ జరగనుంది. దీనికి సంబంధించిన కీలక ప్రకటన ప్రసాదం పంపిణీదారు బత్తిన ఫ్యామిలీ చేసింది. ప్రతి సంవత్సరం మృగశిర కార్తె రోజు ఇచ్చే చేప ప్రసాదం ఇచ్చేందుకు ఈ ఏడాది కూడా నిర్వాహకులు ఏర్పాట్లు చేస్తున్నారు. జూన్ 8న ప్రసాదం పంపిణీ చేయనున్నట్టు ప్రకటించారు. ఈ ప్రసాదం తింటే ఆస్తమా తగ్గుతుందని వేల మంది ప్రజలు నమ్ముతున్నారు. అందుకే ఈ ప్రసాదం ఎప్పుడెప్పుడు ఇస్తారా అని ఎదురు చూసే వాళ్ల సంఖ్య వేలల్లో ఉంటుంది. హైదరాబాద్‌లోని ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో ఈ చేప ప్రసాదం బత్తిని కుటుంబం పంపిణీ చేయనుంది. దీని కోసం ఇప్పటికే ప్రభుత్వ అనుమతి కూడా తీసుకున్నట్టు సమాచారం. ప్రసాదం తయారీ ప్రక్రియను కూడా ప్రారంభించారు. ఏటా మృగశిర కార్తె ప్రవేశించిన రోజున ఈ ప్రసాదం బతికి ఉన్న చేపలో పెట్టి పంపిణీ చేస్తుంటారు. ఈ ఏడాది జూన్ 8న మృగశిర కార్తె ప్రవేశిస్తోంది. ఆరోజు చేప ప్రసాదం పంపిణీ చేయబోతున్నట్టు బత్తిన అనురీత్‌గౌడ్, గౌరీ శంకర్ గౌడ్‌లు వెల్లడించారు. చేప ప్రసాదం పంపిణీలో భాగంగా పంపిణీకి ముందు రోజుల ప్రత్యేక పూజలు చేస్తారు. ఏటా చేసినట్టుగానే ఈసారి కూడా సత్యనారాయణ స్వామి వ్రతం, తర్వాత భావి పూజచేసిన తర్వాత ప్రసాదం తయారీ ప్రక్రియ పూర్తి చేస్తారు. తర్వాత రోజు జూన్ 8 నుంచి పంపిణీ ప్రారంభిస్తారు. దీని కోసం వేలల్లో జనం తరలి వస్తారు. పోలీసులు భద్రతా ఏర్పాట్లు పర్యవేక్షించనున్నారు.

# లోక కళ్యాణార్థం ఘనంగా శక్తివంతమైన చండీ హెూమం!!

- సకల చరాచర జగత్తు సృష్టికి మూలం జగన్మాత
- వేద బ్రాహ్మణులతో దుర్గా సప్తశతి యొక్క ఆచార పఠనం
- కొప్పుల ఈశ్వర్, మాజీమంత్రి



**పెద్దపల్లి/ గోదావరిఖని: మే 18 (వార్తాప్రభ ప్రతినిధి)**గోదావరిఖని జవహర్ నగర్ ప్రాంతంలోని దుర్గాదేవి ఆలయ ఏకాదశి వార్షికోత్సవం సందర్భంగా లోక కళ్యాణార్థం ఘనంగా శక్తివంతమైన చండీ హెూమం నిర్వహించారు మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్. ఈ మేరకు సతి సమేతంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. వేద బ్రాహ్మణులతో 13 అధ్యాయాల దుర్గా సప్తశతి యొక్క ఆచార పఠనం మంత్ర జపం చేయించి భక్తులను కనువిందు చేశారు. భక్తిశ్రద్ధలతో భక్తులు చండీ హెూమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి కొప్పుల మాట్లాడుతూ..... సకల చరాచర జగత్తు సృష్టికి మూలం జగన్మాత అని తెలిపారు. ఎక్కడ చండీ ఆరాధనలు జరుగుతాయో అక్కడ దుర్భిక్షం ఉండదు. దుఃఖం అనేది రాదు అని పురాణాల్లో చదివినట్లు తెలిపారు. చండీ హెూమంలో పూర్ణాహుతి భాగం భక్తులను కనువిందు చేసింది. ఆలయంలో భక్తుల జై దుర్గా నామస్మరణతో ప్రాంగణం మారుమ్రోగి ఆధ్యాత్మిక శోభను సంతరించుకున్నది. అనంతరం సుమారు 500 మంది భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.

# అనారోగ్య పేదలకు, అభాగ్యులకు అండగా ముఖ్యమంత్రి సహాయ నిధి

## -సి.ఎం.ఆర్.ఎఫ్.,ఎల్.ఓ.సి.లు అందచేసిన శాసనసభ్యులు అరిక పూడి గాంధీ



**శేరిలింగంపల్లి,మే 18 (వార్తాప్రభ)**:హఫీజ్ పేట్ డివిజన్ పరిధిలోని గంగారాం కి చెందిన కొండపర్తి రమేష్ బాబు కి అత్యవసర వైద్య చికిత్స నిమిత్తం ముఖ్య మంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకొనగా ( సీఎంఆర్ఎఫ్-ఎల్ఓసి) ద్వారా మంజూరైన 2,00,000/- రెండు లక్షల రూపాయల ఆర్థిక సహాయానికి సంబంధించిన ( సీఎంఆర్ఎఫ్-ఎల్ఓసి) మంజూరి పత్రాలను బాధిత కుటుంబానికి మాజీ కార్పొరేటర్ మాధవరం రంగరావు తో కలిసి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరి అయినవి అని, హఫీజ్ పేట్ డివిజన్ పరిధిలోని గంగారాం కి చెందిన కొండపర్తి రమేష్ బాబు కి అత్యవసర వైద్య చికిత్స నిమిత్తం ముఖ్య మంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకొనగా ( సీఎంఆర్ఎఫ్-ఎల్ఓసి) ద్వారా మంజూరైన 2,00,000/- రెండు లక్షల రూపాయలుగా మంజూరి అయినవని,అదేవిధంగా ప్రజాక్షేమమే ప్రభుత్వ లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే గాంధీ పునరుద్ఘాటించారు . అదేవిధంగా ముఖ్యమంత్రి సహాయ నిధి నిరంతరం సేవలను అందిస్తూ ఆపదలో ఉన్న వారికి ఆపన్న హస్తంలా ఆదుకుంటున్నదని, అనారోగ్యంకు గురై ఆర్థిక స్థోమత లేక ఆసుపత్రిలో చికిత్స పొందిన నిరుపేదలకు , అభాగ్యులకు అండగా..సీఎం సహాయ నిధి ఆర్థిక భరోసా నిస్తుందని.. ఎమ్మెల్యే గాంధీ ఈ సందర్భంగా తెలియచేశారు.ఈ సందర్భంగా వైద్య చికిత్స కి సహకారం అందించిన ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియచేస్తున్నాము అని బాధితుల కుటుంబ సభ్యులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మాదాపూర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్ బీఆర్ఎస్ పార్టీ నాయకులు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# మెగా రక్తదాన శిబిరం విజయవంతం



**కామారెడ్డి మే 18 :(వార్తా ప్రభ ప్రతినిధి)** కామారెడ్డి జిల్లా లింగంపేట మండలం పర్మళ్ల గ్రామంలో శ్రీ భక్తాంజనేయ ప్రథమ వార్షికోత్సవం సందర్భంగా తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల కోసం కామారెడ్డి రక్తదాతల సమూహం, ఐవిఎఫ్ ల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మెగా రక్తదాన శిబిరానికి ఎల్లారెడ్డి డిఎస్పీ శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కామారెడ్డి రక్తదాతల సమూహం ఆధ్వర్యంలో ఆపదలో ఉన్న వారికి రక్తాన్ని అందజేస్తూ, రక్తదాన శిబిరాలను నిర్వహిస్తుందన్నారు.

# ఆర్టీసీ బస్సు కింద పడి మహిళ మృతి



**ఖమ్మం,మే 18 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ఖమ్మం జిల్లా రూరల్ మండలం, కొణిజర్ల ఎంపీడీవో కార్యాలయము సమీపంలోనీ క్రాస్‌రోడ్డు వద్ద శనివారం ఉదయం రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఈరోజు ఉదయం సదరు మహిళ కొణిజర్ల నుండి ఖమ్మం వెళ్ళి క్రమంలో బస్సు ఎక్కి ఫుట్ బోర్డు పై నిలబడి ఉండగా, కాలుజారి ఆమె ప్రయాణి స్తున్న బస్సు కింద పడి మృతి చెందింది. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసు లు వివరాలు సేకరించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.. ఈ సంఘటనకు సంబంధించిన మరింత గా వివరాలు తెలియాల్సి ఉంది.

# హైదరాబాద్ సిటీ ని కమ్మేసిన మేఘాలు భారీ వర్షం అలర్ట్




**హైదరాబాద్, మే 18 :(వార్తా ప్రభ ప్రతినిధి)** హైదరాబాద్ సిటీలో వాతావరణం ఒక్కసారిగా మారిపోయింది. ఆకాశం మేఘావృతం అయ్యింది. ఉదయం నుంచి ఉక్కబోత, వేడిగాలులతో ఉన్న వెదర్.. మధ్యాహ్నం 2 గంటల సమయానికి చల్లబడింది.హైదరాబాద్ సిటీ మొత్తాన్ని మేఘాలు కమ్మేశాయి. 2024, మే 16వ తేదీ గురువారం సాయంత్రం భారీ వర్షం పడనుందని హైదరాబాద్ సిటీ జనాన్ని అలర్ట్ చేసింది వాతావరణ శాఖ.మే 16వ తేదీ గురువారం సాయంత్రం హైదరాబాద్ సిటీ వ్యాప్తంగా భారీ వర్షం పడనుందని.. ప్రభుత్వం, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించింది హైదరాబాద్ వాతావరణ శాఖ. క్యుములో నింబస్ మేఘాలు ఆవరించాయని.. సిటీలోని కొన్ని ప్రాంతాల్లో కుండపోత వర్షం పడనుందని హెచ్చరించింది వెదర్ డిపార్ట్ మెంట్. జీహెచ్ఎంసీ, డిజాస్టర్ మేనేజ్ మెంట్ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సూచించింది వాతావరణ శాఖ.

# పోలీసుల అదుపులో మాజీమంత్రి మల్లారెడ్డి



**హైదరాబాద్ :-మే 18 :(వార్తా ప్రభ ప్రతినిధి)**మాజీమంత్రి మల్లారెడ్డి భూతగాధంలోఈరోజు అరెస్ట్ అయ్యారు.మల్లారెడ్డిని పేట్‌బషీరాబాద్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. మల్లారెడ్డిని పేట్‌బషీరాబాద్ పీఎస్‌కు తరలించారు పోలీసులు. సుచిత్ర పరిధిలోని సర్వే నెం.82లో భూ వివాదం నేపథ్యంలో ల్యాండ్ దగ్గరకు వచ్చి హల్‌చల్ సృష్టించారు ఈ సందర్భంగా మల్లారెడ్డి మాట్లాడుతూ..కేసు పెడితే పెట్టుకోండి.. నా స్థలాన్ని కాపాడుకుంటానంటూ ఆయన తీవ్రంగా ఫైర్ అయ్యారు. పోలీసుల ముందే మల్లారెడ్డి అనుచరులు ఫెన్సింగ్‌ను కూల్చివేశారు. గతంలో ఈ భూమి తమదే నంటూ 15 మంది వచ్చా రు. 400 గజాల చొప్పున 1.11 ఎకరాల భూమిని కొన్నామన్నారు. కోర్టు కూడా తమకు అనుకూలంగా తీర్పు ఇచ్చిందని 15 మంది తెలిపారు. స్థలంపై కోర్టు ఆర్డర్ ఉన్నం దున సామరస్యంగా పరిష్కరించుకోవాలని పోలీసులు ఇరు వర్గాలకు సూచించారు...

# మురుగునీరు సమస్యను జలమండలి సిబ్బంది ద్వారా పరిష్కరించిన "భేరి"



**హైదరాబాద్, మే 18 :(వార్తా ప్రభ ప్రతినిధి)** శేర్లింగంపల్లి, గచ్చిబౌలి డివిజన్ నేతాజీ నగర్ కాలనీ లోని నాళాలు చెత్తాచెదారంతో నిండిపోయి మురుగునీరు కాలనీలోని ప్రజల ఇళ్లల్లోకి వస్తున్నాయి. మురుగు నీరు ద్వారా ప్రజలు ఇబ్బందులు పడుతున్నారనే సమాచారం అందుకున్న కాలనీ అధ్యక్షులు భేరి రామచందర్ యాదవ్ సత్వరమే జలమండలి అధికారులకు సూపర్వైజర్ సురేష్ కి సమాచారం అందించారు. తద్వారా సిబ్బందిని పిలిపించి నాలాలలో ఉన్న చెత్తాచెదారం తీయించి, మురుగునీరును నాళాల ద్వారా వెళ్లే విధంగా "భేరి" దగ్గరుండి మరి చర్యలు తీసుకున్నారు.అదే విధంగా కాలనీలోని పలు సమస్యలను భేరి పరిష్కరించారు. కాలనీలోని సమస్యను విన్నవించిన వెంటనే స్పందించి చర్యలు చేపట్టిన జలమండలి సూపర్వైజర్ సురేష్ కి మరియు సిబ్బందికి ఈ సందర్భంగా "భేరి" కృతజ్ఞతలు తెలియజేశారు.

# నిమాన్స్ కార్యశాలకు ఎంపికైన వంగ రాహుల్

**కామారెడ్డి మే 18 :(వార్తా ప్రభ ప్రతినిధి)**జాతీయ స్థాయిలో నిమాన్స్ విభాగం బెంగళూరు మానసిక వ్యాధిగ్రస్తుల బాగు కోసం ఎన్నో రకాల కార్యక్రమాలు చేపడుతున్నారు. మానసిక ఆరోగ్యంపై అవగాహన కల్పిస్తున్నారని, ఇటీవల దేశంలో రోజు రోజుకు పెరిగిపోతున్న ఆత్మహత్యల నివారణకై శనివారం బెంగళూరులో ఏర్పాటు చేసిన కార్యశాలకి దేశం మొత్తంలో 30మంది పరిశోధకులకు, సామాజిక కార్యకర్తలను ఎంపిక చేసి శిక్షణ ఇవ్వడం జరిగిందని ఆరోగ్య సామాజిక కార్యకర్త డా. వంగ రాహుల్ కుమార్ తెలిపారు.

# ఎడిటోరియల్

## సుప్రీం సూటి ప్రశ్న.. ఈసీ ఏం సమాధానం చెబుతుంది?

150 సీసీ మోటర్ బైక్.. 60 సీసీ టీవీఎస్ లూనా (పాతకాలం నాటి లూనా ఎస్ఎల్ఆర్)లు మీకు అందుబాటులో ఉన్నాయి. మీరు వేరే ఊరికి వెళ్లాలి. మీరు ఏ వాహనాన్ని ఎంచుకుంటారు? ఇదేం ప్రశ్న? బుర్ర ఉన్నోడు ఎవరైనా దేన్ని ఎంచుకుంటారు? అంటూ ఎదురుప్రశ్న వేస్తారు. కానీ.. ఇప్పుడు అలాంటి తరహా ప్రశ్నను కేంద్ర ఎన్నికల సంఘాన్ని ప్రశ్నించాల్సిన టైం వచ్చేసింది. ప్రపంచం మొత్తానికి అవసరమైన ఐటీ ఉత్పత్తుల్ని.. ఐటీ ఇంజినీర్లను ప్రొడ్యూస్ చేసే దేశంలో.. ఎన్నికల్లో కీలక ఘట్టమైన పోలింగ్ ఎంత నమోదు అయ్యిందన్న లెక్కల్ని చెప్పటానికి 48 గంటల కంటే ఎక్కువ టైం పడుతుందా? ఇప్పుడున్న ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ కాలంలోనూ దశాబ్దాల నాటి విధానాల్ని పాటించటంలో అర్థం ఉందా? అన్నది ప్రశ్న.సార్వత్రిక ఎన్నికలు ఏడు దశల్లో నిర్వహిస్తున్న కేంద్ర ఎన్నికల సంఘం.. అవసరానికి మించిన సమయాన్ని తీసుకుంటుందన్న విమర్శలు పెద్ద ఎత్తున వినిపిస్తున్నాయి. వాటిని కాసేపు పక్కన పెట్టినా.. పోలింగ్ శాతాలపై కచ్చిత సమాచారాన్ని.. అధికారిక ప్రకటన చేయటానికి 48 గంటలకు పైనే తీసుకోవటాన్ని పలువురు ప్రశ్నిస్తున్నారు. ఇదే విషయంపై సుప్రీంకోర్టును ఆశ్రయించగా.. తాజాగా సదరు అత్యున్నత న్యాయస్థానం కేంద్ర ఎన్నికల సంఘాన్ని సూటిగా ప్రశ్నించింది. పోలింగ్ శాతాలపై అధికారిక సమాచారాన్ని 48 గంటల్లో ఎందుకు ఇవ్వలేరు? అని ప్రశ్నించింది.పోలింగ్ పూర్తి అయిన తర్వాత 48 గంటల్లోపు ఓటింగ్ శాతాల డేటాను ఆయా నియోజకవర్గాల వారీగా ఈసీ వెబ్ సైట్ లో ఎందుకు ఉంచలేకపోతున్నారు? అన్న ప్రశ్నను సంధించింది సుప్రీం ధర్మాసనం. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్ ఆధ్వర్యంలోని త్రిసభ్య ధర్మాసనం కేంద్ర ఎన్నికల సంఘానికి పలు ప్రశ్నల్ని సందించింది. ప్రస్తుతం జరుగుతున్న సార్వత్రిక ఎన్నికల్లో ఇప్పటికే ముగిసిన మొదటి.. రెండు.. మూడో దశల పోలింగ్ శాతాల్ని వెల్లడించే విషయంలో తీవ్ర జాప్యం చోటు చేసుకోవటం.. ఈ గణాంకాల్ని పదే పదే మార్చటంపైనా పలు సందేహాలు వ్యక్తమవుతున్నాయి.బోలెడంత విమర్శలు వ్యక్తమవుతున్నాయి. నిజానికి.. ఇప్పుడున్న అత్యాధునిక సాంకేతికతను అందిపుచ్చుకున్నా.. మరింత వేగంగా సమాచారాన్ని వెల్లడించే వీలుంది. అంతేకాదు.. ఇప్పుడున్న వనరుల నేపథ్యంలో ఏడు దశల్లో ఎన్నికల్ని నిర్వహించటానికి మించిన వైఫల్యం మరొకటి లేదన్న మాటా పలువురి నోటి వినిపిస్తోంది.అప్పుడెప్పుడో పదుల ఏళ్ల క్రితమే.. రెండు.. మూడు దశల్లో ఎన్నికలను పూర్తి చేసిన ఎన్నికల సంఘం రోజులు గడుస్తున్న కొద్దీ.. అంతకంతకూ ఎక్కువ సమయాన్ని తీసుకోవటం.. సరైన ప్లానింగ్ లేకపోవటమే కారణంగా చెప్పాలి. సుప్రీంకోర్టు తాజా ప్రశ్నల నేపథ్యంలో కేంద్ర ఎన్నికల కమిషన్ ఏమని బదులిస్తుందన్నది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది.

## వైభవంగా పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి 331 వ,ఆరాధన కార్యక్రమం



**విజయవాడ పశ్చిమ మే 18 :(వార్తా ప్రభ ప్రతినిధి)** విజయవాడ 1టౌన్ బోడెమ్మ హోటల్ పక్కన ఉన్న బ్రహ్మశ్రీ టేకి నరసింహాచార్యులు ఎడ్యుకేషన్ ట్రస్ట్ భవన్ లో శనివారం శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వారి 331 వ ఆరాధన కార్యక్రమం విజయవాడ విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆంధ్రప్రదేశ్ విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ మాజీ చైర్మన్ తోలేటి శ్రీకాంత్ పాల్గొన్నారు. ముందుగా స్వామి వారి చిత్ర పటానికి పూజా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ మాట్లాడుతూ శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వారు సంఘసంస్కర్త గా మూడ నమ్మకాలు పారద్రోలి ప్రజలను చైతన్య పరిచిన ఆయన్ని కారణ జన్ములు దైవ సంభుతులు అన్నారు. ముఖ్యంగా కుల మత వర్గ వర్ణ లకు అతీతంగా ఆయన ప్రబోధనల ద్వారా ప్రచారం చేశారన్నారు మహిళల కు సమాన హక్కులు వస్తాయని భవిషత్ లో జరుగబోయే అనేక విషయాలు కాలజ్ఞానం ద్వారా తెలిపారు అన్నారు. మానవులు అందరూ సమానమని అందరూ ప్రేమ భక్తి మార్గాల్లో ముందుకు సాగాలని తెలిపిన మహనీయులు అన్నారు. వారి ఆశయాలు అందరూ పాటించాలని కోరారు. అనంతరం తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో సంగ నాయకులు నడిపల్లి ప్రసాద్,పెదప్రోలు బ్రహ్మం, మరడాన జేజిబాబు,విరమల్లు చిన్మాయాచారి తదితరులు పాల్గొన్నారు.

## తాగునీటి సమస్య తీర్చమని మున్సిపల్ కమిషనర్కి వినతి

**పుట్టపర్తి మే 18 :(వార్తా ప్రభ ప్రతినిధి)** పుట్టపర్తి మున్సిపల్ పరిధి12వ వార్డు ఎనుములపల్లిలో తాగునీటి సమస్య తలెత్తడంతో ప్రజలు మున్సిపల్ కమిషనర్ అంజయ్యని ఆశ్రయించారు. బాధిత ప్రజలు శనివారం మున్సిపల్ కార్యాలయంకి వెళ్లి గత నెల రోజులుగ తాగునీరు రావడం లేదని వినతిపత్రం అందించారు. చిన్నపిల్లలతో పాటు ప్రతి ఒక్కరం తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని పేర్కొన్నారు.



## రాష్ట్ర ప్రభుత్వం, విద్యాశాఖ అనుమతులు పొందిన ప్రైవేటు పాఠశాల, కళాశాలల నిర్వహణపై సరైన గాడిలో పెట్టండి

- రాష్ట్ర, జిల్లా, నగర, మండల స్థాయిలో ఒక జ్యూడీషియల్ ఆఫీసర్ తో ఒక స్పెషల్ కమిటీని ఏర్పాటు చేయ్యండి
- విద్యాశాఖ నియమ నిబంధనలకు విరుద్ధంగా నడుపుతున్న విద్యాసంస్థలపై వాటి నిర్వాహక యాజమాన్యలపై చట్టపరమైన చర్యలు చేపట్టాలి.
- ఎన్.ఎస్.యు.ఐ. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వేముల శ్రీనివాస్ డిమాండ్.




**విజయవాడ పశ్చిమ మే 18 :(వార్తా ప్రభ ప్రతినిధి)**విద్యను వ్యాపారంగా చేస్తూ సామాన్యులకు నాణ్యమైన విద్యను దూరం చేస్తూ రాష్ట్రంలో జరుగుతున్న విద్యా దోపిడిని అరికట్టేందుకురాష్ట్ర, జిల్లా, నగర, మండల స్థాయిలో ఒక జ్యూడీషియల్ ఆఫీసర్ తో ఒక స్పెషల్ కమిటీని ఏర్పాటు చేయాలని ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వేముల శ్రీనివాస్ శనివారం ఓ ప్రకటనలో డిమాండ్ చేశారు. విద్యాశాఖ నియమ నిబంధనలను ఉల్లంఘించే విద్యాసంస్థలపై వాటి నిర్వాహక యాజమాన్యంపై నిరంతరం నిఘాను ఏర్పాటు చేస్తూ.. విద్యాశాఖ నియమ నిబంధనలను ఉల్లంఘిస్తూ మోసపూరిత ప్రకటనలతో విద్యార్థుల తల్లిదండ్రుల వద్ద నుండి అడ్మిషన్ల పేరుతో, బుక్స్, యూనిఫామ్ మరియు ఇతర స్పెషల్ క్లాసులు, పరీక్షలు, యాక్టివిటీల పేరుతో వేల, లక్షల రూపాయలను దోచుకుంటున్న విద్యాసంస్థలపైవాటి నిర్వాహక యాజమాన్యాలపై చట్టపరమైన చర్యలు తీసుకొని కఠినంగా శిక్షించాలి ఆయన తన ప్రకటనలో పేర్కొన్నారు.నగరంలో విద్యన వ్యాపారం చేస్తూ పలు ప్రైవేటు విద్యా సంస్థల నిర్వాహకులు విద్యాశాఖ నియమ నిబంధనలను కొంత మంది రాష్ట్ర జిల్లా నగర మండల విద్యాశాఖ స్థాయి అధికారుల అండతో యదేచ్చగా విచ్చలవిడిగా ఉల్లంఘిస్తూ విద్యను వ్యాపారం చేస్తూ కోట్లాది రూపాయలు కూడగట్టుకుంటున్నారని శ్రీనివాస్ ఆరోపించారు. 2024-25 విద్యా సంవత్సరం ప్రారంభం కాకమునుపే అడ్మిషన్ల పేరుతో ఆన్లైన్లో అడ్మిషన్లు పేరుతో రాష్ట్ర విద్యాశాఖ నియమ నిబంధనలను ఉల్లంఘిస్తూ అడ్మిషన్లు చేయడం జరుగుతుందని..రాష్ట్ర విద్యాశాఖ అధికారులు విద్యార్థులు విద్యార్థులు తల్లిదండ్రులు మోసపూరిత నకిలీ విద్యా సంస్థల బారి నుండి విద్యార్థులను వారి బంగారు భవిష్యత్తును కాపాడాలని కోరుతూ.. రాష్ట్రంలోని ప్రభుత్వ గుర్తింపు పొందిన విద్యా సంస్థల నిర్వహణ అనుమతులపై రాష్ట్ర, జిల్లా, నగర, మండల స్థాయిలో ఒక జ్యూడీషియల్ ఆఫీసర్ తో ఒక స్పెషల్ కమిటీని ఏర్పాటు చేసి మోసపూరిత విద్యాసంస్థల ఆగడాలకు అడ్డుకట్ట వేయాలని ప్రభుత్వ నియమ నిబంధనలకు వ్యతిరేకంగా ఉత్తర్వులను ఉల్లంఘించే విద్యాసంస్థల నిర్వాహకులపై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాంటి వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని జాతీయ కాంగ్రెస్ పార్టీ విద్యార్థి విభాగం నేషనల్ స్టూడెంట్స్ యూనియన్ ఆఫ్ ఇండియా (ఎన్.ఎస్.యు.ఐ.) తరుపున రాష్ట్ర విద్యాశాఖ అధికారులను కోరుతున్నానని ఆయన అన్నారు.

### శతమానం భవతీ అంటూ పెద్దలు దీవెనలతో......

## ఘనంగా బిజెపి యువ నాయకుడు పోతిన అవినాష్ పుట్టినరోజు వేడుకలు



**విజయవాడ పశ్చిమ మే 18 :(వార్తా ప్రభ ప్రతినిధి)** పెద్దలు శతామనం భవతీ అంటూ దీవెనలు అందించగా....బిజెపి యువ నాయకులు పోతిన అవినాష్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి . శనివారం కొత్తపేట దూది ఫ్యాక్టరీవీధిలోని బిజెపి నాయకులు పోతిన వెంకటేశ్వరరావు స్వగృహంలో అవినాష్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు అడ్డూరి శ్రీరామ్ మాట్లాడుతూ బిజెపిలో చురుకైన నాయకుడుగా పోతిన అవినాష్ ఎదుగుతున్నారని ప్రశంసించారు. అవినాష్ మరింతగా బిజెపిలో కీలక బాధ్యతలు చేపట్టేలా ఎదగాలని ఆయన ఆకాంక్షించారు. బిజెపి సీనియర్ నాయకులు పోతిన వెంకటేశ్వరరావు మాట్లాడుతూ తన కుమారుడైన అవినాష్ పట్టుదలతో ఇటీవల జరిగిన ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి అభ్యర్థుల విజయం కోసం ఎంతగానో కృషి చేశారని అన్నారు. పశ్చిమ నియోజకవర్గంలో బిజెపి అభ్యర్థి సుజనా చౌదరి విజయం ఖాయమని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో పలువురు బిజెపి నాయకులు, అవినాష్ అభిమానులు ,స్నేహితులు పాల్గొని అవినాష్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అవినాష్ జన్మదిన వేడుకల్లో పట్నాల హరిబాబు, దొడ్ల రాజా,పిల్లా శ్రీకాంత్,రాళ్ళపూడి రామకృష్ణ, బాకి ప్రసన్న,పోతిన విజయ్,పట్నాల రాజా,బేవర గిరీష్,చంటి జనసేన నాయకులు రేకపల్లి శ్రీను,అరసవల్లి కృష్ణ, పోతిన చిన్ని,సాంబ,కిషోర్,రాయన ప్రేమ్,బందరు కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

## తుమ్మలపల్లి కళాక్షేత్రంలో ఈనెల 24, 25 తేదీల్లో చాగంటి కోటేశ్వరరావు ప్రవచనాలు

**విజయవాడ పశ్చిమ మే 18 :(వార్తా ప్రభ ప్రతినిధి)** దుర్గామల్లేశ్వరస్వామి దేవస్థానం ఆధ్వర్యంలో 'శ్రీ మాతా వైభవం వైభవం' ప్రవచనం: నిర్వహిస్తామని ఈవో రామారావు శనివారం వెల్లడించారు. ప్రతిరోజూ సాయంత్రం 6 గంటల నుండి 8 గంటల వరకు ప్రవచన నిర్వహణ జరుగనుంది.బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావు ప్రవచన ఏర్పాట్లు ఉన్నాయన్నారు.శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానం విజయవాడ దేవస్థానం ఆధ్వర్యంలో ఈనెల 24, 25వ తేదీలలో సాయంత్రం 6 గంటల నుండి 8 గంటల వరకు తుమ్మలపల్లి కళాక్షేత్రం నందు బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావు గారిచే ఆధ్యాత్మిక, ధార్మిక ప్రవచనం ఏర్పాటు చేయడమైనది.ఈ సందర్భంగా ఈవో కె.ఎస్.రామరావు మాట్లాడుతూ ఈ నెల 24, 25 తేదీలలో సాయంత్రం 06-08 గం.ల మధ్య ప్రముఖ ఆధ్యాత్మిక ప్రవచనకర్త శ్రీ చాగంటి కోటేశ్వర రావు చే శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల వైభవం గురించి అద్వితీయ ప్రవచనం దేవస్థానం ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరుగుచున్నదని, ఈ సందర్భంగా ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమంనకు విచ్చేసి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని భక్తులందరినీ కోరి, అందరూ విచ్చేయవలసినదిగా ఈవో కె ఎస్ రామరావు ఆహ్వానించారు.

## పారిశుద్ధ్యం లో నిర్లక్ష్యం వహించరాదు

- ఎప్పటికప్పుడు చెత్తను తీసి నగరాన్ని పరిశుభ్రంగా ఉంచాలి, అధికారులకు ఆదేశాలు
- నగర కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్



**విజయవాడ పశ్చిమ మే 18 :(వార్తా ప్రభ ప్రతినిధి)** నగరం అందంగా ఆరోగ్యంగా ఉండాలంటే చెత్తను ఎప్పటికప్పుడు తీసేయాలని విజయవాడ నగర పాలక సంస్థ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ప్రజా ఆరోగ్య అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ శనివారం ఉదయం తన పర్యటనలో భాగంగా కేఎల్ రావు ఔట్ఫాల్ డ్రైన్ ను పరిశీలించారు. సివిఆర్ ఫ్లైఓవర్, అవుట్ ఫాల్ డ్రైన్ లో పేరుకుపోయిన చెత్తను చూసి, ఎప్పటికప్పుడు చెత్తను తీసి,పరిశుభ్రంగా ఉంచాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. తదుపరి 46వ డివిజన్ ఆంజనేయ వాగు ప్రాంతం లో పర్యటించి అక్కడ జరుగుతున్న పారిశుధ్య నిర్వహణ ను పరిశీలించారు. బందర్ రోడ్ లో మెషిన్ల ద్వారా జరుగుతున్న పారిశుద్ధ్యన్ని పరిశీలించారు. పారిశుద్ధ నిర్వహణ పక్కగా జరగాలని ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలకూడదని అన్నారు. మలేరియా సిబ్బందిని యాంటీ లార్వే యాక్టివిటీస్ ని మొదలు పెట్టమని, ఎమెల్ ఆయిల్స్ స్ప్రే చేయటం, ఆయిల్ బాల్స్, యాంటీ లార్వేస్ప్రే, హ్యాండ్ మిషన్ ద్వారా ఫాగింగ్ లాంటి ఆక్టివిటీస్తో నీటి నిల్వలు ఉన్న ప్రదేశాలలో తీవ్రమైన స్థాయిలో పరిశుభ్రపరచాలన్నారు.ఈ పర్యటనలో విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ తోపాటు ట్రైనీ అసిస్టెంట్ కలెక్టర్ శుభం నొకహ్వాల్, అసిస్టెంట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ 1 డాక్టర్ సురేష్, ప్రజా ఆరోగ్య సిబ్బంది, తదితరులు ఉన్నారు.



## ఘనంగా శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి జయంతి వేడుకలు

### పాల్గొన్న మేయర్ దొంతగాని కోటేష్ గౌడ్,,డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్



**జవహర్ నగర్,మే,18:(వార్తా ప్రభ)** జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ బాలాజీ నగర్ లో ఆర్య వైశ్య సంఘం ఆధ్వర్యంలో శ్రీ రామ్ నగర్ కాలనీలోని సంఘం కార్యాలయంలో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి జయంతిని ఘనంగా నిర్వహించారు . జవహర్ నగర్ మేయర్ దొంతగాని శాంతి కోటేష్ గౌడ్, డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్, కార్పొరేటర్లు బల్లి రోజా శ్రీనివాస్, మునిగాల సతీష్ కుమార్,పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ శ్రీనివాస్ గుప్తా సతీమణి నాగరాణి, మరియు శ్రీమన్నారాయణ, అశోక్ గుప్తా, ఆలయ కమిటీ, అధ్యక్షులు, ఆలయ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆరాధన మహోత్సవం



**శేరిలింగంపల్లి,మే 18 (వార్తాప్రభ):**అల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని శ్రీ నల్లపోచమ్మ దేవాలయంలో నిర్వహించిన శ్రీశ్రీశ్రీ మద్విరట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర వారి ఆరాధన మహోత్సవంలో స్థానిక డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్,నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వర రావు తో కలిసి పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వి.జగదీశ్వర్ గౌడ్.ఈ కార్యక్రమంలో నాయకులు రామకృష్ణ గౌడ్,సందీప్ ముదిరాజ్,దండే శ్రీనివాస్,అనిల్ రెడ్డి,రమణ చారి,నర్సింహ చారి,గోపి చారి,కమ్మరి రామకృష్ణ చారి,రమేష్ చారి,వెంకట్ స్వామి,నవీన్ రెడ్డి,రాము,ఇస్మాయిల్ తదితరులు పాల్గొన్నారు..

## మంచి నీటితో చేపల చెరువు సాగు చేసే వారిపై చర్యలు తీసుకోవాలి!!!

### ఏఈ పై ఆగ్రహించిన జడ్పిటిసి!!!



**మచిలీపట్నం మే 18 :(వార్తా ప్రభ ప్రతినిధి)** మచిలీపట్నం శనివారం మంచినీరు చేపల చెరువు కు ఇవ్వడం పై ఏఈ పై ఆగ్రహం వ్యక్తం చేసిన కృతివేను జడ్పిటీసీ సభ్యురాలు మైల రత్న కుమారి కృష్ణా జిల్లా సర్వసభ్య సమావేశం లో ఆర్ డబ్లు యస్ ఏఈ పై ఆగ్రహం వ్యక్తం చేశారు. వేసవికాలం కావటం అసలే మంచినీటి కొరత ఏర్పడడంతో త్రాగునీరు లేక విలవిలాడుతున్న కృత్తివెన్ను ప్రజలు అదే ప్రాంతానికి చెందిన చేపల చెరువు వారు దొంగతనంగా మంచి నీటితో చేపల చెరువు నింపుకుంటున్నారు అని అన్నారు. ఎన్నిసార్లు ఏఈ కి చెప్పినా దానిపై స్పందించడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలాంటి ఏఈ ని వెంటనే బదిలీ చేయాలని కృత్తివెన్ను జడ్పిటిసి రత్న కుమారి, జిల్లా పరిషత్ చైర్మన్ ఉప్పల హారిక జిల్లా అధికారిని కోరారు.

## క్రీడలు మానసిక ఉల్లాసాన్ని పెంపొందిస్తాయి

### -ఈగ శ్వేతా రాజు ముదిరాజ్

**కీసర,దమ్మాయిగూడ, మే,18:(వార్తా ప్రభ)**క్రీడలు మానసిక ఉల్లాసాన్ని పెంపొందిస్తాయనిదమ్మాయిగూడ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ మహిళ ప్రధాన కార్యదర్శి ఈగ శ్వేత ముదిరాజ్ అన్నారు. శనివారం దమ్మాయిగూడ మున్సిపల్ పరిధిలోని రాజీవ్ గృహకల్ప కాలనీలో ఈగ శ్వేత, ముదిరాజ్, మరియు ముదిరాజ్ సంఘం అధ్యక్షులు ఈగ రాజు ముదిరాజ్, ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్ సీజన్ 2ని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ నాయకులు మరియు రాజీవ్ గృహకల్ప కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.



# అనుమానం పెనుభూతం!!



**మచిలీపట్నం మే 18 :(వార్తా ప్రభ ప్రతినిధి)** మచిలీపట్నం శనివారం అనుమానంతో అతి కిరాతకంగా రోకలి బండతో మోది చంపిన భర్త. బోర్రపోతుపాలెంకు చెందిన కాగిత శివ నాగరాణి (30) ను అనుమానంతో రోకలి బండ తో అతి కిరాతకంగా తలపై మోదాడు తలపై బండ తీసుకుని మోదటం తో మృతి చెందింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం శివ నాగరాజు, శివ నాగరాణి దంపతులకు వివాహం జరిగి 17 సంవత్సరాలు. బందరు మండలం బొర్రపోతూపాలెం గ్రామంలో నివాసం ఉంటున్నారు రోజువారి కూలీ పనులు చేసుకుంటున్నా నాగరాజుకి ముగ్గురు పిల్లలు. హాయిగా సాగుతున్న జీవితంలో భార్యను భర్త కొన్ని నెలలుగా అనుమానిస్తూన్నాడు. మధ్యాహ్నం ఇంటికి వచ్చిన భర్త, భార్య ను అనుమానంతో గొడవ పెట్టుకున్నాడు. భార్యాభర్తలు మధ్య గొడవ పెద్దది కావటం తో కోపోద్రిక్తుడైన భర్త పక్కనే ఉన్న రోకలి బండతో తలపై గట్టిగా మోతాడు తలపై తీవ్ర గాయం కావటంతో ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఆస్పత్రికి తరలించిన నాగరాణి మార్గంమధ్యలోనే మృతి చెందినది అని డాక్టర్లు నిర్ధారించారు. మృతదేహంను పోస్టుమార్టం నిమిత్తం మార్చురీ కు తరలించారు. భర్త నాగరాజును అదుపులోకి తీసుకున్న రూరల్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న మచిలీపట్నం రూరల్ పోలీసులు.

# ఎలక్షన్ కోడ్ ఉల్లంఘించిన వారిపై చర్యలు తీసుకోండి.-.ఆకుల నరేందర్




**కూకట్ పల్లి,మే18 (వార్తాప్రభ):**ఈ నేల 12వ తేదీన ఎలక్షన్ కోడ్ అమలులో ఉండగా,బాలానగర్ కార్పొరేటర్(120) పోలింగ్ స్టేషన్స్ కి సమీపంలో144 సెక్షన్ అమలులో ఉంటుంది అనే విషయాన్ని మరిచి నలుగురు కంటే ఎక్కువ మంది(సుమారు 100 మంది) కంటే గుమ్మిగూడి కార్పొరేటర్ జన్మదినం జరపడం ఎలక్షన్ కోడ్ ఉల్లంఘించడమే. దీనిపై సమీప పోలీస్ స్టేషన్ పరిధిలో సీఐ,ఏసిపి కి, సంబంధిత ఎలక్షన్ ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయడం, జరిగింది. ఎలక్షన్ ముగిసిన అనంతరం మరల శనివారం జిల్లా ఎలక్షన్ అధికారి,కలెక్టర్ కి నేరుగా రాత పూర్వకంగా ఫిర్యాదు చేసిన వైస్ చైర్మన్, మేడ్చల్ మల్కాజ్గిరి ఫిషెర్మన్ కమిటీ ఆకుల నరేందర్ . దీనిపై సానుకూలంగా స్పందించి అధికారులు తప్పక చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడం జరిగింది.

## టెన్నిస్ అండర్ - 14 సింగిల్స్, డబుల్స్ ఆసియన్ విజేతగా నిలిచిన వనపర్తి బాలిక సాన్వీ రెడ్డి

- భారత దేశం తరపున పాల్గొన్న సాన్వీ రెడ్డి
- సాన్వీ రెడ్డిని శాలువాతో సన్మానించి అభినందించిన

రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ డాక్టర్ జీ చిన్నారెడ్డి

**హైదరాబాద్, మే 18 :(వార్తా ప్రభ ప్రతినిధి)** టెన్నిస్ అండర్ - 14 సింగిల్స్, డబుల్స్ లో ఆసియన్ విజేతగా భారత దేశం తరపున ఆడిన వనపర్తి మండలం చిన్నగుంటపల్లి గ్రామానికి చెందిన వీ. సాన్వీ రెడ్డి నిలిచారు.టెన్నిస్ లో భారత దేశం గౌరవాన్ని ఆసియన్ స్థాయిలో సాన్వీ రెడ్డి నిలిపారు.టెన్నిస్ ఆసియన్ స్థాయి పోటీలు బంగ్లాదేశ్ రాజధాని ఢాకాలో ఈనెల 13 నుంచి 17 వ తేదీ వరకు జరిగాయి.17 న జరిగిన టెన్నిస్ టోర్నమెంట్ ఫైనల్స్ సింగిల్స్ లో బంగ్లాదేశ్ దేశానికి చెందిన సుమేరా అఖ్తర్ పై 7-6, 6-2 తేడాతో భారత దేశ టెన్నిస్ క్రీడాకారిణి సాన్వీ రెడ్డి విజయం సాధించారు.డబుల్స్ ఫైనల్స్ లో భారత దేశ



జోడి సాన్వీ రెడ్డి, నయీమ హుస్సేన్ బంగ్లాదేశ్ దేశ జోడి హైదర్ హుమేర, సుమేర అఖ్తర్ పై 7-5, 6-2 స్కోర్ తో విజయం సాధించారు.సాన్వీ రెడ్డి సోదరుడు తనీష్ రెడ్డి టెన్నిస్ అండర్ -14 ఆసియన్ స్థాయి పోటీల్లో క్వార్టర్ ఫైనల్స్ వరకు చేరారు.బంగ్లాదేశ్ నుంచి శనివారం హైదరాబాద్ కు చేరుకున్న సాన్వీ రెడ్డిని రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ డాక్టర్ జీ చిన్నారెడ్డి, కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు డాక్టర్ జీ ఆదిత్య రెడ్డి శాలువాతో సన్మానించి అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించి భారత దేశం, తెలంగాణ రాష్ట్రం, పాలమూరు - వనపర్తి జిల్లా పేరు ప్రఖ్యాతులు ప్రపంచానికి చాటి చెప్పాలని చిన్నారెడ్డి ఆకాక్షించారు.సాన్వీ రెడ్డి , తనీష్ రెడ్డి తల్లిదండ్రులు వీ. చైతన్య రెడ్డి, సౌమ్యాలను చిన్నారెడ్డి శుభాకాంక్షలు తెలిపారు.

# ఎన్నికల కోడ్ ముగిసిన వెంటనే పనులు ప్రారంభించాలి-ఉప్పాల హారిక!!!

**మచిలీపట్నం మే 18 :(వార్తా ప్రభ ప్రతినిధి)** మచిలీపట్నం రాష్ట్రంలో ఎన్నికల కోడ్ ముగిసిన వెంటనే పనులు ప్రారంభించాలని, ముఖ్యంగా ఉమ్మడి కృష్ణా జిల్లాలోని వ్యవసాయ సంబంధిత పనులైన కాలువల నిర్వహణ పనులు చేపట్టి సకాలంలో పూర్తి చేసేందుకు కృషి చేయాలని జిల్లా పరిషత్ చైర్పర్సన్ ఉప్పాల హారిక అధికారులను ఆదేశించారు.శనివారం ఉదయం స్థానిక జిల్లా పరిషత్ సమావేశపు మందిరంలో జెడ్పీ చైర్ పర్సన్ ఉప్పాల హారిక అధ్యక్షతన సర్వసభ్య సమావేశం జరిగింది. రాష్ట్రంలో ఎన్నికల కోడ్ అమలులో ఉన్న నేపథ్యంలో స్థాయి సంఘ సమావేశాలు నిర్వహించకుండా జిల్లాలోని ముఖ్యమైన సమస్యలను ప్రస్తావించాలని జడ్పీ చైర్ పర్సన్ సభ్యులకు సూచించారు.ఈ క్రమంలో విద్య, వైద్యం, తాగునీరు, వ్యవసాయ సంబంధిత అంశాలపై సభ్యులు సమస్యలను లేవనెత్తగా సంబంధిత అధికారులు వివరణ ఇచ్చారు.ఇటీవల వెలువడిన పదో తరగతి పబ్లిక్ పరీక్షల్లో ఉమ్మడి కృష్ణా జిల్లా వ్యాప్తంగా మెరుగైన ఫలితాలు సాధించినందుకు ఆమె అధికారులను అభినందించారు. మున్ముందు ఇదే స్ఫూర్తిని కొనసాగించాలని అధికారులకు సూచించారు. ప్రభుత్వం ద్వారా విద్యార్థులకు స్ఫూర్తి మెటీరియల్ పంపిణీ, స్టడీ అవర్స్, సాయంత్రం పూట స్నాక్స్ సక్రమంగా అందించటం వల్ల ఉత్తమ ఫలితాలు పొందగలిగామని ఆమె అన్నారు.జిల్లాలో పాఠశాలలు పున ప్రారంభం అయ్యేనాటికి పాఠ్యపుస్తకాలతో పాటు ఇతర కిట్లను సక్రమంగా విద్యార్థులకు పంపిణీ చేసేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఆయా మండలాల్లోని జడ్పిటిసి సభ్యులు సైతం వారి పరిధిలోని పాఠశాలల్లో వాటి పంపిణీని విధిగా పరిశీలించాలని సూచించారు.గన్నవరంలో బాలికలకు కో ఎడ్యుకేషన్ తో కూడిన పాఠశాల కాకుండా ప్రత్యేకంగా బాలికలకు పాఠశాల ఏర్పాటు చేయడం ద్వారా ఎక్కువమంది చేరేందుకు ఆస్కారం ఉందని, ఈ దిశగా ప్రతిపాదనను పరిశీలించాలని గన్నవరం జడ్పిటిసి సభ్యులు కోరగా, అందుకు తగిన చర్యలు తీసుకోనున్నట్లు అధికారులు తెలిపారు. ప్రభుత్వం ఇటీవల కాలువల ద్వారా విడుదల చేసిన తాగునీటిని కృత్తివెన్ను మండల పరిధిలోని తీర ప్రాంతాలకు చేరనివ్వకుండా మధ్యలోనే వాటిని చేపల చెరువులకు






తరలించారని, దీనిపై సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోలేదని కృత్తివెన్ను మండల జడ్పిటిసి సభ్యులు మైలా రత్నకుమారి సమస్యను లేవనెత్తారు. దీనిపై స్పందించిన జడ్పీ చైర్ పర్సన్ ఈ అంశంపై విచారణ జరిపి సంబంధిత అధికారిపై తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కోడూరు, నిమ్మకూరు పీహెచ్ సీ లలో డాక్టర్లు సరిగా వైద్య సేవలు అందించడం లేదని, వారి స్థానంలో మార్చి కొత్తవారిని నియమించాలని సభ్యులు కోరగా అందుకు తగిన చర్యలు తీసుకోనున్నట్లు అధికారులు తెలిపారు.గన్నవరం - మానుకొండ రహదారి, అదేవిధంగా కోడూరులో దెబ్బతిన్న పలు రహదారులను అభివృద్ధి పరచాలని కోరారు. సాగునీటి కాలువల్లో మొలిచిన పిచ్చి మొక్కలు, గుర్రపుడెక్క, తూడుపై రసాయనాలు పిచికారి చేయించాలని, అదేవిధంగా నాడు నేడు కార్యక్రమం కింద పాఠశాలల్లోని పెండింగ్ పనులను పాఠశాలల పున ప్రారంభం నాటికి పూర్తిచేసే విధంగా చర్యలు తీసుకోవాలని తోట్లవల్లూరు జడ్పిటిసి సభ్యులు కోరారు. సభ్యులు లేవనెత్తిన సమస్యలపై ప్రత్యేక దృష్టిసారించి సకాలంలో పనులను పూర్తి చేయాలని ఈ సందర్భంగా ఆమె సంబంధిత అధికారులకు సూచించారు. వచ్చే జూన్ నెలలో మరోసారి పూర్తిస్థాయిలో సమావేశం నిర్వహించి సమస్యలను పరిష్కరించనున్నట్లు ఆమె తెలిపారు. ఈ సమావేశంలో జెడ్పి డిప్యూటీ సీఈవో ఆనంద్ కుమార్, పలువురు జడ్పిటిసి సభ్యులు, కృష్ణా, ఎన్టీఆర్, ఏలూరు జిల్లాల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బుక్ చేసిన 24 గంటల్లో ట్యాంకర్ డెలివరీ!





**హైదరాబాద్ మే 18 :(వార్తా ప్రభ ప్రతినిధి)** హైదరాబాద్ మహానగరంలో వేసవిలో ఏర్పడ్డ డిమాండ్ ను అధిగమించి.. వినియోగదారులు ట్యాంకర్ బుక్ చేసుకున్న 24 గంటల్లో ట్యాంకర్ డెలివరీ చేసే స్థాయికి జలమండలి చేరుకుంది. గతేడాది వర్షాలు లేకపోవడంతో హైదరాబాద్ లో భూగర్భ జలాలు అడుగంటిపోయాయి. దీంతో వేసవి ప్రారంభం కాకముందే ఫిబ్రవరి నెల నుంచే నీటికి డిమాండ్ ఏర్పడింది. బోర్లపై ఆధారపడే ప్రాంతాల ప్రజలు హైదరాబాద్ కు తాగునీరు సరఫరా చేస్తున్న జలమండలిపై ఆధారపడ్డారు. జలమండలి సరఫరా చేసే ట్యాంకర్లను భారీగా బుక్ చేసుకున్నారు. ముఖ్యమంగా పలు ప్రాంతాల్లోని 30 వేలకు పైగా ప్రజలు పూర్తిగా ట్యాంకర్లపైనే ఆధారపడిన పరిస్థితి. వినియోగదారుల నుంచి వచ్చిన డిమాండ్ తో జలమండలి అప్రమత్తమైంది. కానీ రోజు రోజుకీ డిమాండ్ విపరీతంగా పెరిగిపోవడంతో 2, 3 రోజులకు ఒకసారి ట్యాంకర్ ద్వారా నీటి సరఫరా చేసే స్థితి వచ్చింది. ఆలస్యం కారణంగా ప్రజలు ఇబ్బందులు పడ్డారు. సీఎం రేవంత్ రెడ్డి కూడా ప్రత్యేక దృష్టి సారించారు. జలమండలి ఉన్నతాధికారులతో పలుసార్లు సమీక్షలు నిర్వహించి 24 గంటల్లోపు ట్యాంకర్ డెలివరీ చేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఏకకాలంలో ఎండీ రివ్యూలు - ఆకస్మిక తనిఖీలు: మరోవైపు ఎండీ సుదర్శన్ రెడ్డి పరిస్థితిపై నిరంతరం పర్యవేక్షించారు. క్షేత్ర స్థాయి సిబ్బంది మొదలు.. జలమండలి ఉన్నతాధికారులతో వరుస సమీక్షలు నిర్వహించి ప్రత్యేక ప్రణాళికలు రూపొందించారు. ఆయా ప్రాంతాల జీఎంలు, సీజీఎంలతో టెలీ కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడారు. ఏక కాలంలో రివ్యూలు, ఆకస్మిక తనిఖీలు చేశారు. అంతేకాకుండా సీసీ కెమెరాల ద్వారా ఆన్ లైన్ మానిటిరింగ్ చేశారు.

**జలమండలి తీసుకున్న చర్యలు** వినియోగదారులకు వేగంగా సేవలందించేందుకు జలమండలి నడుం బిగించింది. అందుబాటులో ఉన్న అన్ని అవకాశాల్నీ వాడుకుంది. 1.అందులో ప్రధానమైనవి ట్యాంకర్ల సంఖ్య పెంచడం. కొత్త ట్యాంకర్ల కొనుగోలుతో పాటు ఇతర సోర్సుల నుంచి అద్దెకు తెచ్చుకోవడం లాంటివి చేసింది. 2.రెండోదిగా వాటర్ ఫిల్లింగ్ స్టేషన్లు, వాటర్ ఫిల్లింగ్ పాయింట్లను పెంచుకోవడం. సరిపడా ట్యాంకర్లు ఉన్నా ఫిల్లింగ్ స్టేషన్ల దగ్గర వేచి చూసే పరిస్థితి ఉండొద్దని వాటితో పాటు ఫిల్లింగ్ పాయింట్ల సంఖ్యను కూడా పెంచారు. 3.మూడోదిగా అదనపు సిబ్బందిని సమకూర్చుకోవడం. ట్యాంకర్లు ఉన్నా.. వాటిని నడిపేందుకు సిబ్బంది లేకపోవడంతో.. జీహెచ్ఎంసీ నుంచి కొంత మంది డ్రైవర్లను సమకూర్చుకున్నారు. దీంతో పాటు వినియోగదారులకు వేగంగా ట్యాంకర్ డెలివరీ చేసేందుకు మూడు షిఫ్టుల్లో పనిచేసేలా సిబ్బంది ఏర్పాటు చేసుకున్నారు. 4.ట్యాంకర్ డెలివరీ, పర్యవేక్షణ కోసం జలమండలి ప్రత్యేక అధికారులను ఏర్పాటు చేసింది. దీంతో పాటు వినియోగదారుల సమస్యలు పరిష్కరించేందుకు ప్రత్యేకంగా " ట్యాంకర్ మేనేజ్ మెంట్ సెల్ " ఏర్పాటు చేసింది. ఈ సెల్.. జలమండలి పరిధిలోని వివిధ సర్కిళ్లు, డివిజన్లు, సెక్షన్ల నుంచి సమన్వయం చేసుకుని వినియోగదారులకు మంచి సేవలు అందించేలా చర్యలు తీసుకుంది.5.అన్ని ఫిల్లింగ్ స్టేషన్లలో ఉన్న సీసీ కెమెరాలు.. ప్రధాన కార్యాలయానికి అనుసంధానం కావడంతో.. వాటిని ఎప్పటికప్పుడు ఆన్ లైన్ లో పర్యవేక్షించారు.6.ట్యాంకర్ బుకింగ్ మొదలు... డెలివరీ వరకు సమాచారిన్ని ఎప్పటికప్పుడు తెలుసుకునేందుకు జలమండలి ప్రత్యేక యాప్ రూపొందించింది. ఫుడ్ డెలివరీ యాప్ తరహాలో ట్రాకింగ్ యాప్ తయారు చేసింది. దీని వల్ల వినియోగదారులు తాము బుక్ చేసుకున్న ట్యాంకర్ ఎక్కడి వరకు వచ్చిందో ఎప్పటికప్పుడు తెలుసుకోవచ్చు. ఇప్పటికే ఈ యాప్ ను ప్రయోగాత్మకంగా పలు ఫిల్లింగ్ స్టేషన్స్ లో అమలు చేసి పరీక్షిస్తున్నారు.

**ఎమర్జెన్సీ పంపింగ్:** హైదరాబాద్ నగర వాసులకు నిరాటంక తాగునీరు అందించేందుకు జలమండలి ఎప్పుడూ కృషి చేస్తుంది. వేసవిలో తలెత్తిన సమస్యకు పరిష్కారంగా రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు తాగునీరు సరఫరా చేసేందుకు ఏప్రిల్ 20న నాగార్జున సాగర్ జలాశయంలో 10 పంపులతో ఎమర్జెన్సీ పంపింగ్ ప్రారంభించారు. అవసరాన్ని బట్టి.. ఇటు ఎల్లంపల్లి జలాశయం నుంచి కూడా ఎమర్జెన్సీ పంపింగ్ కోసం ఏర్పాట్లు చేశారు.

**గతేడాది కంటే అదనపు నీటి సరఫరా:**అధిక డిమాండ్ కారణంగా హైదరాబాద్ నగరానికి గతేడాదితో పోలిస్తే.. ఈ వేసవిలో జలమండలి అదనంగా నీటి సరఫరా చేసింది. ఈ వేసవిలో 580 ఎంజీడీల నీటి సరఫరా చేశారు. గతేడాదితో పోలిస్తే.. 20 ఎంజీడీలు అదనపు నీటిని నగర వాసులకు జలమండలి సరఫరా చేసింది. ఇప్పటి వరకు ఇదే అత్యధిక సరఫరా కావడం విశేషం.జలమండలి ఎండీ సుదర్శన్ రెడ్డి అప్రమత్తత, నిరంతర పర్యవేక్షణ, అధికారులు, సిబ్బంది సమష్టి కృషి ఫలితంగా పరిస్థితి అదుపులోకి వచ్చి.. ట్యాంకర్ బుక్ చేసిన 24 గంటల్లోగా డెలివరీ చేసే స్థితికి జలమండలి చేరుకుంది.

# స్ట్రాంగ్ రూముల వద్ద పటిష్ట భద్రత

## స్ట్రాంగ్ రూములను ఆకస్మిక తనిఖీ చేసిన పోలీస్ కమిషనర్ పి.హెచ్.డి.రామకృష

**ఇబ్రహీంపట్నం మే 18(వార్తా ప్రభ ప్రతినిధి):-** జిల్లా వ్యాప్తంగా నిర్వహించిన 7 అసెంబ్లీ నియోజకవర్గాలు మరియు విజయవాడ పార్లమెంట్ నియోజకవర్గం యొక్క పోల్డు ఈ.వి.ఎం.బాక్స్ లను బద్రపరుచుటకు ఇబ్రహింపట్నం పోలీస్ స్టేషన్



పరిదిలోని నిమ్రా మరియు నోవా కళాశాలల యందు స్ట్రాంగ్ రూమ్ లను ఏర్పాటు చేయడం జరిగింది. స్ట్రాంగ్ రూమ్ ల వద్ద కేంద్ర బలగాలు, ఆర్మడ్ రిజర్వ్ బలగాలు మరియు సివిల్ పోలీస్ బలగాలతో మూడంచెల విధానంతో నలువైపులా పోలీస్ పటిష్ట భద్రత ఏర్పాటు చేసినట్లు పోలీస్ కమిషనర్ పి.హెచ్.డి.రామకృష తెలిపారు.నిరంతరం సీసీ కెమెరాల పర్యవేక్షణ మరియు వాటిని 24 గంటలూ పర్యవేక్షించే విధంగా చర్యలు తీసుకోవడం జరిగింది. అదేవిధంగా పారదర్శక మరియు ప్రశాంత వాతావరణంలో కౌంటింగ్ నిర్వహించేదుకు బందోబస్త్ ఏర్పాట్లను చేయడం జరిగింది. శనివారం నాడు పోలీస్ కమిషనర్ పి.హెచ్.డి.రామకృష్ణ,జాయింట్ కలెక్టర్ శ్రీ పి.సంపత్ కుమార్ మరియు ఇతర అధికారులతో కలిసి నిమ్రా కళాశాల స్ట్రాంగ్ రూమ్ వద్ద బందోబస్త్ నిర్వహిస్తున్న సిబ్బందిని ఆకస్మికంగా తనిఖీ చేసి, అప్రమత్తం చేస్తూ స్ట్రాంగ్ స్వయంగా పరిశీలించి అధికారులకు సిబ్బందికి తగు సూచనలు మరియు సలహాలను అందించారు. ఈవిఎంలు భద్రపరిచిన స్ట్రాంగ్ రూముల వద్ద కౌంటింగ్ ప్రక్రియ పూర్తయ్యేంతవరకు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని ఏ చిన్న అవాంఛనీయ సంఘటనలకు ఆస్కారం లేకుండా సమర్ధవంతముగా విధులు నిర్వర్తించాలని, జిల్లాలోని పోలీసు అధికారులు ఆకస్మిక తనిఖీలు చేపడుతూ సిబ్బందిని నిరంతరం అప్రమత్తం చేయాలనీ అధికారులకు ఆదేశించారు. ప్రజలు, రాజకీయ పార్టీలకు ఏమైనా ఇబ్బందులు ఎదురైన యెడల పోలీస్ వారికి తక్షణం సమాచారం అందించాలని, నిరంతర%శీ% జిల్లా పోలీసులు అందుబాటులో ఉంటారని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో డి.సి.పి.లు కె.శ్రీనివాసరావు, ఎ.బి.టి.ఎస్.ఉదయరాణి, కె.చక్రవర్తి, టి.హరికృష్ణ,ఎ.డి.సి.పిలు ఏ.సి.పి.లు మరియు ఇతర పోలీస్ అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# వాసవీ మాత సేవలో ఎమ్మెల్యే మల్లాది విష్ణు

**విజయవాడ, మే 18 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఆర్యవైశ్యుల ఆత్మగౌరవం కాపాడటం కోసం అగ్నిప్రవేశం చేసి.. ఆత్మార్పణ చేసుకున్న చల్లని తల్లి వాసవీ కన్యకా పరమేశ్వరి అమ్మ వారని రాష్ట్ర ప్లానింగ్ బోర్డు ఉపాధ్యక్షులు, సెంట్రల్ ఎమ్మెల్యే మల్లాది విష్ణు అన్నారు. వాసవీ మాత జయంతిని పురస్కరించుకుని సత్యనారాయణపురంలోని కన్యకా పరమేశ్వరి ఆలయాన్ని శనివారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. వాసవీ మాత జయంతితో పాటు ఆలయ



తొలి వార్షికోత్సవ వేడుకలు కూడా ఇదే సమయంలో రావడం విశేషమని మల్లాది విష్ణు అన్నారు. ఆధ్యాత్మిక ప్రాంతంగా వెలుగొందుతున్న సత్యనారాయణపురం ప్రాంతానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలోనే కొత్త శోభ వచ్చిందన్నారు. వందేళ్ల ఘన చరిత్ర కలిగిన శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామి దేవస్థానం అభివృద్ధికి ఈ ప్రభుత్వంలోనే రూ. 70 లక్షల కామన్ గుడ్ ఫండ్ నిధులు విడుదల చేసినట్లు తెలిపారు. అలాగే ఈ ప్రాంతంలో శ్రీ వాసవీ కన్యకాపరమేశ్వరి అమ్మవారి ఆలయాన్ని నిర్మించి ఆర్యవైశ్యుల దశాబ్దాల కల నెరవేర్చామన్నారు. వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వానికి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆశీస్సులు మెండుగా ఉన్నాయని.. వాసవీ మాత చల్లని దీవెనలతో ముఖ్యమంత్రిగా రెండోసారి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రమాణస్వీకారం చేయడం ఖాయమని స్పష్టం చేశారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు మల్లాది విష్ణుని ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ శర్వాణీమూర్తి, నాయకులు దోనేపూడి శ్రీనివాస్, మైలవరపు రాము, నాడార్స్ శ్రీను, కొల్లూరు రామకృష్ణ, చల్లా సుధాకర్, తదితరులు ఉన్నారు.

# శివయ్యా.. మెడలో పుర్రెల దండ ఎందుకయ్యా?



శివుడు కొన్నికొన్ని సందర్భాలలో పుర్రెలు, ఎముకలు ధరించి కనిపిస్తుంటాడు. అలాగే స్వామి శ్మశానాలలో తిరుగుతుంటాడని, చితాభస్మాన్ని ధరిస్తుంటాడని చాలా పురాణాల్లో కనిపిస్తుంటుంది. ఇదంతా మంగళ విరుద్ధమైనది కదా అనే భావన చాలా మందిలో కలుగుతుంటుంది. నిజమే.. కానీ మంగళానికే మంగళకరుడైన దేవుడు ఎందుకలా ఉండాల్సి వచ్చింది అనే విషయం ఈ కథా సందర్భంలో కనిపిస్తుంది. అలాగే అమంగళం, అపవిత్రత సోకుతున్నాయన్నప్పుడు వాటినుంచి బయటపడి పవిత్రతను పొందటానికి ఓ చిన్న మంత్రం ఉంది. ఆ మంత్రం గురించి ఇక్కడే ప్రస్తావితమై ఉంది. సమాజంలో కొంతమంది దుర్మార్గులు దైవాన్ని ఆరాధిస్తూ తమకు మేలు చేయమంటూ పూజలు చేస్తుంటారు. మరి వారు దుర్మార్గులైతే ఆ దేవతలు వారి కోర్కెలను ఎలా తీరుస్తున్నారు? అని ఓ సందేహం కలుగుతుంది. నిజమే వారు దుర్మార్గులే. వారు చేసిన పూజ నిష్కల్మషమైనదే. అందుకే వారిని దైవం అనుగ్రహిస్తూ ఉంటాడు. వారి దుర్మార్గాన్ని మాత్రం దేవుడు ఓ కంట కనిపెడుతూ దురాగతాలను చేసినందుకు తగిన ప్రతిఫలాన్ని వారు అనుభవించేలా చేసి తీరుతాడు. ఇలాంటి విషయం గురించి పద్మపురాణం ఉత్తరఖండం నలభై ఒకటో అధ్యాయంలో ఓ కథ ఉంది. ఈ కథలో శ్రీమహావిష్ణువే ఈశ్వరుడిని ప్రేరేపించి నాస్తిక మతాన్ని అంటే దైవదూషణం, వేదనింద, విచ్చలవిడితనం లాంటి వాటిని ప్రచారం చేయించినట్లు ఉంది. దీన్నే పాషండ మతం అని కూడా అంటారు. కథాసారానికి వస్తే.. పార్వతీదేవి పరమేశ్వరుడిని ఓసారి ఇలా ప్రశ్నించింది. 'స్వామీ! శ్మశానంలో తిరగటం, ఎముకలు, పుర్రెలు మాలలుగా ధరించి బూడిద రాసుకొని ఉండటం ఇవన్నీ అశుచికి లక్షణాలు. అలాంటి వాటిని ఎందుకు ధరిస్తున్నట్టు అని ప్రశ్నించింది. అప్పుడు పరమేశ్వరుడు భస్మ, అస్తిధారణ చేస్తూ అశుచిగా ఉండటం వెనక జరిగిన ఓ సంఘటనను వివరించాడు. పూర్వం దేవతలకు, రాక్షసులకు యుద్ధం జరుగుతుండేది. దేవతలను రాక్షసులు ఎప్పుడూ బాధిస్తూనే ఉండేవారు. దానికి కారణం బ్రహ్మాది దేవతలను రాక్షసులు ఘోర తపస్సు చేసి మెప్పించి వరాలను పొందటమే. ఆ రాక్షసుల తపస్సుకు దేవతలు వరాలను ఇచ్చి తీరాల్సిన పరిస్థితి ఏర్పడేది. ఆ వర ప్రభావంతో దానవులు విర్రవీగుతూ దేవతలను విపరీతంగా బాధిస్తుండేవారు. ఈ బాధను తట్టుకోలేక ఒకసారి ఇంద్రాదులంతా వైకుంఠానికి చేరి శ్రీమహావిష్ణువును శరణువేడారు. విష్ణువు క్షణకాలం ఆలోచించి పరమేశ్వరుడిని పిలిచాడు. రాక్షసులంతా తపస్సు చేసి వరాలను పొందుతున్నది ధర్మమార్గంలో నడుచుకునే దేవతలను బాధించటానికే. అలాంటి వారికి మంచి జరగకుండా వారంతా నరకానికే వెళ్లే ఓ ఉపాయం ఉందని దాన్ని ఆలకించమని చెప్పాడు. రాక్షసులు చేస్తున్నది ఓ రకంగా మోసమే. కాబట్టి వారిని ఏదో విధంగా మోహపరిచి మోసంతోనే వారి బాధ నుంచి దేవతలకు విముక్తి కలిగించాలని చెప్పాడు. కాబట్టి వెంటనే అపవిత్రాలైన పుర్రెలు, ఎముకలు లాంటి వాటిని మెడలో ధరించి బూడిద రాసుకొని ఆ రాక్షసుల దగ్గరకు వెళ్లి ఆ వేషంతో వారిని ఆకర్షించమని చెప్పాడు. వేదనింద, దైవనింద, సత్కార్య విముఖత లాంటి వాటిని వారిలో కలిగించమని.. అలా చేస్తే ఆ రాక్షసులు పాపాసక్తులై ప్రవర్తించి నాశనమవుతారని శ్రీమహావిష్ణువు శివుడికి ఉపాయం చెప్పాడు. శివుడికి ఓ సందేహం కలిగింది. తాను అపవిత్ర వస్తువులను ధరించటం, అపవిత్ర కార్యాలను చేయటంవల్ల పాపిగా మారిపోతే తన పరిస్థితి ఏమిటని అనుకున్నాడు. ఆ సందేహాన్ని శ్రీమహావిష్ణువు ముందు ఉంచాడు. అప్పుడు విష్ణువు ఓ సలహా ఇచ్చాడు. శ్రీరామాయనమః అనే షడక్షర మంత్రం (ఆరు అక్షరాల మంత్రం) ఒకటుందని సీతావల్లభుడైన శ్రీరామచంద్రుడిని స్మరించి ఆ మంత్రాన్ని జపిస్తే సన్మార్గులెవారికైనా ఎలాంటి పాపమూ అంటబోదని చెప్పాడు. ఆ మాటలు విన్న శివుడు వెంటనే విష్ణువు చెప్పినట్టుగా వేషధారణ చేసుకొని రాక్షసుల దగ్గరకు వెళ్లి విచిత్ర వేషంతో వారందరినీ ఆకట్టుకున్నాడు. పాషండ మతవిధానాన్ని ఉపదేశించాడు. దాంతో దైవనింద, వేదనింద లాంటివన్నీ రాక్షసులకు అలవాటయ్యాయి. గతంలో ఎప్పుడైనా దేవతల మీదకు రాక్షసులు యుద్ధానికి వెళ్లి గెలిచినా మళ్లీ ఏ బ్రహ్మదేవుడి గురించో తపస్సు చేస్తే పాపాలన్నీ హరించి పోతుండేవి. పాషండ మతాన్ని (నాస్తిక) అవలంబించిన దగ్గర నుంచి రాక్షసులకు ఏ విధమైన దైవ సహకారమూ లభించటం లేదు. దాంతో తేజస్సంతా క్షీణించి నశించసాగారు. ఈ విషయాన్నంతా శివుడు పార్వతికి వివరించి శ్రీమహావిష్ణువు ఆజ్ఞానుసారం శిష్టరక్షణ కోసమే తానలా భస్మ, అస్తిధారణ చేస్తూ బూడిద పూసుకొని శ్మశానంలో తిరుగుతూ ఉంటున్నట్టు చెప్పాడు. త్రిపురాసుర, వృత్రాసుర లాంటి రాక్షసుల విషయంలో కూడా ఆ రాక్షసులు ధర్మంగా తపస్సు చేసిన పరిస్థితికి మెచ్చి దైవం వారికి వరాలిచ్చినట్టు కనిపిస్తుంది. ఆ రాక్షసుల ఆగడాలు మరీ మితిమీరినప్పుడు మాత్రం ధర్మరక్షణ కోసం దైవం చిత్రవిచిత్ర రీతుల్లో వధించినట్లు కనిపిస్తుంది. ఈ కథా సందర్భం పూజలు, ఆరాధనలు, తపస్సులు వంటివి చేసి దైవాన్ని మెప్పించేవారు, వరాలు పొందేవారు, ఆ వరాలను ధర్మ పరిరక్షణకు మాత్రమే వినియోగించాలని, అలా కానిపక్షంలో శిక్షపడి తీరుతుందనే ఓ హెచ్చరిక అంతర్లీనంగా ఉంది. ఈ కథలోనే ఆరక్షరాల శ్రీరామాయనమః మంత్ర ప్రభావం, శైవ, వైష్ణవ సామరస్యం లాంటివి చెప్పారు.

# స్ట్రాంగ్ రూముల వద్ద ప్రతిష్ట బందోబస్తు చేపట్టండి కలెక్టర్



**హిందూపురం మే 18 :(వార్తా ప్రభ ప్రతినిధి)** శ్రీ సత్యసాయి జిల్లా హిందూపురం మండలం బిట్ కళాశాలలో భద్రపరచిన ఈవియంలు, స్ట్రాంగ్ రూమ్ లను శ్రీ సత్య సాయి జిల్లా కలెక్టర్ పి. అరుణ్ బాబు శనివారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్ట్రాంగ్ రూముల వద్ద ప్రతిష్ట బందోబస్తు చేపట్టాలని పోలీసులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్, పెనుగొండ ఆర్వో సబ్ కలెక్టర్ అపూర్వ భరత్, కదిరి ఆర్ఓ వంశీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# స్ట్రాంగ్ రూంల వద్ద భద్రత పటిష్టంగా ఉండాలి

- రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముకేశ్ కుమార్ మీనా
- జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ మనజిర్ జిలాని సమూన్, ఎస్పీలతో కలిసి స్ట్రాంగ్ రూంల పరిశీలన



**శ్రీకాకుళం,మే 18 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ఈవీఎంలు భద్రపరిచిన స్ట్రాంగ్ రూంల వద్ద పటిష్టమైన భద్రత పాటించే చర్యలు చేపట్టాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముకేశ్ కుమార్ మీనా ఆదేశించారు. శ్రీ శివానీ ఇంజనీరింగ్ కళాశాలలో ఏర్పాటు చేసిన ఈవీఎంల స్ట్రాంగ్ రూంలను రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారితో పాటు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ మనజిర్ జిలాని సమూన్ , జిల్లా ఎస్పీ జి.ఆర్. రాధికలతో కలిసి శనివారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనుక్షణం అప్రమత్తంగా ఉండాలన్నారు. శ్రీకాకుళం పార్లమెంటుతో పాటు, ఎనిమిది శాసన నియోజకవర్గాలకు సంబంధించిన స్ట్రాంగ్ రూమ్‌లను క్షుణ్ణంగా పరిశీలించారు. అక్కడ ఉన్న భద్రతా పరిస్థితులను గమనించారు. తలుపులకు వేసిన తాళాలను, తాళాలకున్న సీళ్లను క్షుణ్ణంగా పరిశీలించారు. అన్ని చోట్ల సీసీ కెమెరాలు పరిశీలన చేశారు. తనిఖీ అనంతరం సందర్శకుల రిజిష్టర్ లో ఆయన సంతకం చేశారు. మూడంచెలు గల కేంద్ర పోలీసు బలగాల గార్డును, జిల్లా ఆర్మ్ పోలీసు గార్డు, సివిల్ పోలీసు బందోబస్తులను ఆయన పరిశీలించారు. ఇక్కడి పరిస్థితులను నిరంతరం పర్యవేక్షించాలన్నారు.



అనధికార వ్యక్తులను స్ట్రాంగ్ రూంలు ఉన్న ప్రాంతంలోకి ఎట్టిపరిస్థితుల్లోనూ అనుమతించరాదన్నారు. ఎలక్షన్ కమిషన్ నిబంధనల ప్రకారం అన్ని విధాలుగా జాగ్రత్తలు వహించాలన్నారు. ఈవిఎం కంట్రోల్ రూంను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ తమీమా అన్సారియా, టెక్కలి రిటర్నింగ్ అధికారి, సబ్ కలెక్టర్ నూరుల్ కమర్, జిల్లా పరిషత్ సీఈవో వెంకటేశ్వరరావు, డిపిఓ వెంకటేశ్వరరావు, ఆయా నియోజకవర్గాలకు సంబంధించి రిటర్నింగ్ అధికారులు డాక్టర్ భరత్ నాయక్, సి.హెచ్. రంగయ్య, అప్పారావు, లక్ష్మణమూర్తి, సుదర్శన్ దొర, రామ్మోహనరావు, తహసీల్దార్లు, అధికారులు పాల్గొన్నారు.

# సజ్జ రొట్టెలను ఇలా చేయాలి.. ఎంతో రుచికరం, ఆరోగ్యకరం..!



మనం ఆహారంగా తీసుకునే చిరుధాన్యాల్లో సజ్జలు కూడా ఒకటి. సజ్జలు మన ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. బరువు తగ్గడంలో, కొలెస్ట్రాల్ ను తగ్గించడంలో, జీర్ణశక్తి మెరుగుపరచడంలో, గుండె ఆరోగ్యాన్ని కాపాడడంలో, షుగర్ ను అదుపులో ఉంచడంలో ఇలా అనేక రకాలుగా సజ్జలు మన ఆరోగ్యానికి మేలు చేస్తాయి. సజ్జలతో ఎక్కువగా అన్నం వండుకుని తింటారు. అలాగే వీటినిపిండిగా చేసి రొట్టెలను కూడా తయారు చేసి తీసుకుంటారు. సజ్జ రొట్టెలు చాలా రుచిగా ఉంటాయి. వెజ్ మరియు నాన్ వెజ్ కర్రీలతో తినడానికి ఇవి చాలా చక్కగా ఉంటాయి. ఈ రొట్టెలను తయారు చేసుకోవడం కూడా చాలా సులభం. రుచితో పాటు ఆరోగ్యాన్ని అందించే ఈ సజ్జ రొట్టెలను ఎలా తయారు చేసుకోవాలి.. తయారీకి కావల్సిన పదార్థాల గురించి ఇప్పుడు తెలుసుకుందాం. సజ్జ రొట్టెల తయారీకి కావల్సిన పదార్థాలు.. నీళ్లు ఒక కప్పు, ఉప్పు తగినంత, సొరకాయ తురుము పావు కప్పు, సజ్జ పిండి ఒక కప్పు. సజ్జ రొట్టెల తయారీ విధానం.. ముందుగా ఒక గిన్నెలో నీటిని పోసి వేడి చేయాలి. ఇందులోనే సొరకాయ తురుము వేసి నీటిని మరిగించాలి. నీళ్లు మరిగిన తరువాత సజ్జ పిండి వేసి కలపాలి. దీనిని ఒక నిమిషం పాటు ఉడికించిన తరువాత స్టవ్ ఆఫ్ చేసి మూత పెట్టి 15 నిమిషాల పాటు అలాగే ఉంచాలి. తరువాత పిండిని నొక్కుతూ 5 నిమిషాల పాటు బాగా కలపాలి. తరువాత కొద్ది కొద్దిగా పిండిని తీసుకుని ఉండలుగా చేసుకోవాలి. తరువాత ఒక్కో ఉండను తీసుకుని పొడి పిండి చల్లుకుంటూ చేత్తో రొట్టెలాగా వత్తుకోవాలి. చేత్తో చేయడం రాని వారు చపాతీ కర్రతో నెమ్మదిగా వత్తుతూ రొట్టెలాగా చేసుకోవాలి. తరువాత ఈ రొట్టెను వేడి వేడి పెనం మీద వేసి ముందుగా ఒక నిమిషం పాటు కాల్చుకోవాలి. తరువాత మరో వైపుకు తిప్పి నీటిని చల్లుకుని కాల్చుకోవాలి. రొట్టెను రెండు వైపులా పూర్తిగా కాల్చుకుని ప్లేట్ లోకి తీసుకోవాలి. ఈ రొట్టె కాలడానికి సమయం ఎక్కువగా పడుతుంది. అలాగే వీటిలో సొరకాయ తురుమును వేసుకోకుండా కూడా తయారు చేసుకోవచ్చు. ఇలా చేయడం వల్ల ఎంతో రుచిగా ఉండే సజ్జ రొట్టెలు తయారవుతాయి. వీటిని తీసుకోవడం వల్ల మనం రుచితో పాటు ఆరోగ్యాన్ని కూడా పొందవచ్చు.

# చక్కెర తక్కువ తీసుకుంటే ఎన్ని లాభాలో తెలుసా.?



చక్కెర మన నిత్య జీవితంలో ఓ భాగం. ఉదయం లేవగానే తాగే టీ నుంచి రాత్రి భోజనం తర్వాత తాగే పాల వరకు అన్నింటిలో చక్కెర తప్పకుండా ఉండాల్సిందే. చక్కెర తక్కువ అయితే ఏదో తెలియని లోటుగా భావిస్తుంటాం. అయితే చక్కెర ఎక్కువగా తీసుకుంటే ఆరోగ్యానికి మంచిది కాదని నిపుణులు చెబుతూనే ఉంటారు. చక్కెర ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం చూపుతుంది. అయితే చక్కెరను తక్కువ తీసుకుంటే ఆరోగ్యానికి ఎలాంటి లాభాలు ఉంటాయో ఇప్పుడు తెలుసుకుందాం.. బరువు తగ్గాలనుకునే వారు కచ్చితంగా చక్కెరకు దూరంగా ఉండాలని నిపుణులు సూచిస్తున్నారు. శరీరంలో చక్కెర కెంటెంట్ ఎక్కువగా ఉంటే జీవక్రియ మందగిస్తుంది. ఫలితంగా పొట్ట చుట్టూ కొవ్వు పెరుగుతుంది. దీంతో సహజంగానే బరువు పెరుగుతారు. అందుకే బరువు తగ్గాలనుకునే వారు కచ్చితంగా చక్కెరను తగ్గించాలని సూచిస్తున్నారు. షుగర్‌ను తక్కువగా తీసుకోవడం వల్ల శరీరంలో వాపు తగ్గుతుంది. అలాగే కణజాలం, కీళ్లలో నొప్పి తగ్గుతుంది. ముఖ్యంగా క్రీడా, రంగాల్లో ఉండే వారు చక్కెర కంటెంట్‌ను తక్కువ తీసుకోవడానికి ఇదే ప్రధాన కారణం. ఇక చక్కెరను అదుపులో ఉంచుకోవడం వల్ల మొటిమలు వంటి వాటికి చెక్ పెట్టొచ్చు. షుగర్ వల్ల ఏర్పడే వాపు కొల్లాజెన్ కోల్పోవడానికి కారణమవుతుంది అలాగే చర్మంపై మొటిమలు వస్తాయి. మీరు కూడా మొటిమల సమస్యతో బాధపడుతుంటే చక్కెర తీసుకోవడాన్ని తగ్గించుకోండి. తేడా మీకే తెలుస్తుంది. చక్కెరను ఇలా తగ్గించుకోండి.. చక్కెరను ఎక్కువగా తీసుకునే వారు దానికి బదులుగా.. నేచురల్ స్వీట్స్‌ను ఎంచుకోవాలి. ఇందుకోసం యాపిల్స్, బెర్రీలు లేదా నారింజ వంటి తాజా పండ్లను తీసుకోవాలి. మీ శరీరానికి నేచురల్ షుగర్‌ను అందిస్తాయి. ఇక ప్యాకేజ్డ్ ఫుడ్‌కి వెనకాల ఉండే లేబుల్స్‌ను ఒకసారి చెక్ చేయడం దానిపై సిరపల్ లేదా సుక్రోజ్ అనే రాసి ఉంటే వాటికి దూరంగా ఉండండి. ప్యాకేజ్డ్ ఫుడ్‌లో ఉప్పుతో పాటు చక్కెర కంటెంట్ కూడా ఎక్కువగా ఉంటుంది.




# ఆ గౌరవం దక్కించుకున్న తొలి భారతీయ నటి దీపిక

డెడ్‌లైన్స్ గ్లోబల్ డిస్‌రప్టర్స్ అనే హాలీవుడ్ మ్యాగజైన్ ప్రతీ ఏడాది.. ప్రపంచవ్యాప్తంగా వినోదరంగంలో రాణిస్తూ ప్రేక్షకులను అలరిస్తున్న ప్రముఖ నటీనటుల జాబితాను విడుదల చేస్తుంది. ఇటీవలే విడుదల చేసిన ఈ ఏడాది జాబితాలో ప్రముఖ బాలీవుడ్ అగ్రతార దీపికా పదుకొణె చోటు దక్కించుకుంది. ఈ గౌరవాన్ని అందుకున్న ఏకైక భారతీయ నటిగా దీపిక నిలిచింది. ఈ సందర్భంగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న దీపిక తన ఆనందాన్ని వ్యక్తం చేస్తూ..కొన్ని ఆసక్తికర విషయాల్ని తన అభిమానులతో పంచుకుంది.'నటించిన సినిమా విజయం అందుకోవాలి, బాక్సాఫీసు వద్ద కాసుల వర్షం కురవాలి, పాత్ర మెప్పించాలి, సినీ ప్రియులు కథనంతో పాటు సాగిపోయేలా కథలను ఎంపిక చేసుకోవాలి, అవార్డులు ప్రశంసలు దక్కాలి, మంచి స్థాయిలో ఉండాలి..ఇలా ఇవే ముఖ్యమంటారు కొందరు నటీనటులు. నా దృష్టిలో ముఖ్యమైనవి ఏమైనా ఉన్నాయంటే అది ఒక మంచి వ్యక్తిగా ఎదగడం, మంచి వ్యక్తులతో సమయం గడపడం, సెట్‌లోని అనుభవాలను మర్చిపోలేని జ్ఞాపకాలుగా గుర్తుచేసుకోవడం. ఇవే నాకు ముఖ్యం. ఇప్పుడీ గౌరవానికి కూడా కారణం అదే అని నా అభిప్రాయం'.ప్రపంచం చాలా చిన్నదైపోయిందని నేను అనుకుంటున్నా. సినీ రంగంలోని పరిశ్రమలన్నీ ఒక్కచోట చేరి ఈ ప్రపంచానికి గొప్ప కథలు చెప్పేందుకు సిద్ధమవుతున్నాయి. మనం చెప్పే కథల వల్లే ఈ ప్రపంచంలో మార్పులు వస్తున్నాయని నేననుకోవట్లేదు. ప్రేక్షకులు మెచ్చేలా, ఆశ్చర్యపోయేలా, ఆసక్తికరమైన కథలు మాత్రమే మనం చెబుతున్నాం. అదే జరుగుతుంది కూడా'.'ఓం శాంతి ఓం' సినిమా కోసం నేను అసలు ఆడిషన్ ఇవ్వలేదు. 2007లో విడుదలై మంచి విజయాన్ని అందుకున్న ఈ చిత్రంతోనే నేను బాలీవుడ్‌కి పరిచయమయ్యా. దర్శకుడు ఫర్హాన్ అక్తర్ ఏ ఆడిషన్ చేయకుండానే నన్ను ఎంపిక చేశారు. ఎందుకలా చేశారని ఆశ్చర్యపోయా(నవ్వుతూ). నాలో నాకే తెలియని ఓ స్టార్ ఉందని చెప్పడం, నాపై నమ్మకంతో నాకు అవకాశం ఇచ్చామని ఈ చిత్రబృందం చెప్పాకా చాలా ఆనందపడ్డా. అలా మొదలైన నా ప్రయాణంలో ఎన్నో నేర్చుకున్నా'.'బాలీవుడ్‌లోనే కాదు హాలీవుడ్‌లోనూ నన్ను ప్రేక్షకుల ఆదరిస్తున్నారు. పదేళ్ల క్రితం నేను హాలీవుడ్ సినిమాలకు ఆడిషన్ ఇచ్చా. అక్కడంతా కొత్త విధానం. అక్కడి సినిమాలోని నటనకు తగ్గట్టు నేను ఫాన్సీ యాక్టింగ్ స్కూల్లో చేరలేదు, ఇంగ్లిష్ నటనలో శిక్షణ తీసుకోలేదు. కానీ ఒక్కసారి హాలీవుడ్‌లో అడుగుపెట్టిన తర్వాత ఇంగ్లిష్ సినిమాలకి తగ్గ నైపుణ్యాలను నేటర్చుకున్నా'.

# పేరు అదేనా?



ఎన్టీఆర్ - ప్రశాంత్ నీల్ కలయికలో రూపొందనున్న సినిమాపై ఈ నెల 20న మరింత స్పష్టత వచ్చే అవకాశాలు ఉన్నాయి. ఎన్టీఆర్ పుట్టినరోజైన ఆ రోజున చిత్రబృందం అధికారికంగా సినిమాకి సంబంధించిన మరిన్ని వివరాల్ని కానీ... పేరుని కానీ వెల్లడించే అవకాశాలున్నాయి. అయితే ఇంతలోనే సామాజిక మాధ్యమాల్లో ఓ పేరు జోరుగా ప్రచారం సాగుతోంది. అత్యంత ఆసక్తికరమైన... భారీ అంచనాలున్న ఈ సినిమాకి 'డ్రాగన్' అనే పేరు పరిశీలనలో ఉందన్నదే ఆ ప్రచారం. మరి అదే పేరేనా లేక, మరొకటి ఏదైనా ఖరారు చేస్తారా అనేది చూడాలి. ఈ సినిమా ఈ ఏడాదిలోనే సెట్స్‌పైకి వెళ్లనున్నట్టు తెలుస్తోంది. ఎన్టీఆర్ ప్రస్తుతం 'దేవర', 'వార్2' చిత్రాల్లో నటిస్తున్నారు. 'దేవర' తొలి భాగం చిత్రీకరణ పూర్తవ్వగానే ప్రశాంత్ నీల్ సినిమాపై దృష్టి పెట్టనున్నారు.

# అందర్నీ అలరించే యాక్షన్ చిత్రమిది

శాంతి చంద్ర, దీపిక సింగ్, స్మ్రితి నాయకానాయికలుగా ఆడారి మూర్తి సాయి తెరకెక్కించిన చిత్రం 'దర్టీ ఫెలో'. జి.ఎస్.బాబు నిర్మించారు. సత్యప్రకాశ్, నాగినీడు, జయశ్రీ తదితరులు ముఖ్య పాత్రలు పోషించారు. ఈ సినిమా ఈనెల 24న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలోనే ఈ చిత్ర ట్రైలర్‌ను దర్శకుడు వశిష్ఠ ఇటీవల విడుదల చేశారు.

# ప్రతి ఒక్కరూ నిబంధనలు ఖచ్చితంగా అనుసరించాలి

- స్ట్రాంగ్ రూమ్ వద్ద భద్రతను పరిశీలించిన జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి. రంజిత్ బాషా, జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్
- కౌంటింగ్ సెంటర్ ల ఏర్పాట్లకు ఆర్.ఓ లకు పలు సూచనలు
- సందర్శనకు వచ్చే అభ్యర్థులను క్షుణ్ణంగా తనిఖీ చేసి అనుమతించాలి: జిల్లా ఎస్పీ



**బాపట్ల ,మే 18 (వార్తాప్రభ) :** మే 18 న శనివారం జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి. రంజిత్ బాషా జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ బాపట్ల ఇంజనీరింగ్ కళాశాలలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూమ్ ల యొక్క భద్రతను పరిశీలించారు, అనంతరం జూన్ 4న జరగనున్న లెక్కింపు ప్రక్రియకు సంబంధించిన ఏర్పాట్లను అన్ని నియోజకవర్గాల ఆర్.ఓ లతో, పోలీస్ అధికారులతో చర్చించారు. మొదటగా స్ట్రాంగ్ రూమ్ ల వద్ద కేంద్ర, రాష్ట్ర పోలీసు బలగాలతో ఏర్పాటు చేసిన పటిష్టమైన మూడంచెల భద్రత ఏర్పాట్లను పరిశీలించారు. మొదటి అంచెలో కేంద్ర సాయుధ బలగాలు (సిఏఎఫ్), రెండో అంచెలో ఆర్మడ్ రిజర్వ్ బలగాలు, మూడో అంచెలో స్థానిక సివిల్ పోలీసులు నిర్వహిస్తున్న విధులను పరిశీలించారు. ఓట్ల లెక్కింపు రోజు అభ్యర్థులను కౌంటింగ్ ఏజెంట్ లను తనిఖీ చేసి పంపే విధానం, వారికి గుర్తింపు కార్డులు జారీ చేసే పద్ధతి, బ్యారికేటింగ్ ఏర్పాటు, మొబైల్ డిపాజిట్ కౌంటర్ ఏర్పాటు, మీడియా వారిని దశలవారీగా ఏ విధంగా అనుమతించాలి. ట్రాఫిక్ కు అంతరాయం కలగకుండా ఏ విధంగా చూసుకోవాలి అనే విషయాల మీద నియోజకవర్గాల ఆర్.ఓ లకు, పోలీస్ అధికారులకు పలు సూచనలు చేశారు. కౌంటింగ్ రోజు కళాశాల ప్రవేశ ద్వారం వద్ద విధులు నిర్వహించే పోలీసు అధికారులు, సిబ్బంది కళాశాల లోపలకి వచ్చు ప్రతి ఒక్కరిని తనిఖీ చేయాలని, వారి గుర్తింపు కార్డులను పరిశీలించిన తర్వాత మాత్రమే లోపలికి అనుమతించాలని, వాహనాలను కౌంటింగ్ సెంటర్ వైపు అనుమతించరాదని, వాటిని గేటు వద్దనే ఉన్న పార్కింగ్ ప్లేస్ లో పార్క్ చేసుకునే విధంగా చూసుకోవాలని జిల్లా ఎస్పీ సూచించారు. కౌంటింగ్ సెంటర్ లో విధులు నిర్వహించే సిబ్బందికి, కౌంటింగ్ ప్రక్రియ పరిశీలించడానికి వచ్చే అభ్యర్థులకు, వారి ఏజెంట్లకు గుర్తింపు కార్డులను జారీ చేస్తారని తెలిపారు. కౌంటింగ్ రోజున కేవలం నియోజకవర్గాల ఆర్.ఓ లకు మాత్రమే మొబైల్ ఫోన్ లకు అనుమతి ఉంటుందని మిగిలిన వారందరు మొబైల్ ఫోన్ లను డిపాజిట్ చేసుకోవాలని, ప్రతి ఒక్క వ్యక్తిని క్షుణ్ణంగా గేటు వద్దనే తనిఖీ చేయాలని అంతేకాకుండా కౌంటింగ్ సెంటర్ లోపలికి వెళ్ళేటప్పుడు కూడా మరొక సారి తనిఖీ చేయాలని తెలిపారు. స్ట్రాంగ్ రూమ్ వద్ద పటిష్టంగా ఏర్పాటు చేసిన మూడంచెల భద్రతలో విధులు నిర్వహించే కేంద్ర సాయుధ బలగాలు, ఆర్మడ్ రిజర్వ్, సివిల్ పోలీస్ బలగాలు 24 గంటలు అప్రమత్తంగా వ్యవహరిస్తూ, నిబద్ధతతో విధులు నిర్వహించాలని, విధులపట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ టి.పి.విఠలేశ్వర్, డి.అర్.ఓ సత్తి బాబు గారు, రేపల్లె డిఎస్పీ టి.మురళీకృష్ణ, అన్ని నియోజకవర్గాల ఆర్.ఓ లు, ఇతర పోలీస్, రెవిన్యూ అధికారులు పాల్గొన్నారు.

# ప్రతి ఇంటికి అభయాంజనేయ స్వామి జెండాలు పంపిణీ





**జి.కొండూరు,మే 18 (వార్తాప్రభ) :** జూన్ 1వ తారీఖున హనుమత్ జయంతి పర్వదినాన్ని పురస్కరించుకొని జి.కొండూరు గ్రామం లోని శ్రీ శ్రీ అభయాంజనేయ స్వామి దేవస్థానం వారు జి.కొండూరు గ్రామంలో ఆజనేయస్వామి జెండాలు పంపిణీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు.ప్రతి ఇంటిపై ఆంజనేయస్వామి జెండాలు ఎగురవేయలన్న ఉద్దేశముతోగ్రామంలో గడపగడపకు తిరిగి జెండాలు పంపిణీ చేస్తున్నట్లు ఆలయ కమిటీ అధ్యక్షులు లంకోతు శ్రీనివాసరావు శనివారం తెలిపారు.ప్రతి ఒక్క హిందువు తమ ఇంటిపైన కపిరాజు పతాకాన్ని ఎగరవేయవలసినదిగా శ్రీనివాసరావు కోరారు.అలాగే ఈ నెల అనగా మే 31వ తారీఖు నుంచి జూన్ 2వ తేదీ వరకు శ్రీశ్రీశ్రీ సువర్చల సమేత అభయ ఆంజనేయస్వామి వార్షిక కళ్యాణ మహోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించనున్నట్లు తెలియజేశారు.

# ప్రధాని స్థాయిని దిగజారుస్తున్న మోడీ

(మొదటిపేజీ తరువాయి)

నడిబొడ్డున ఇసుక ఎంత అక్రమంగా తవ్వుతున్నారో మీ అందరికీ తెలుసు అన్నారు కొత్త ఇసుక పాలసీ అమలు చేస్తానని చెప్పిన జగన్ మోహన్ రెడ్డి లక్షలాది భవన నిర్మాణ కార్మికులు రోడ్డుని పడే విధంగా పాలసీ చేసారన్నారు చివరకు సుప్రీంకోర్టు జోక్యం చేసుకొని మంచి తీర్పు ఇచ్చిందని దీనిపై ఉన్నత విచారణ జరిపించాలని కోరారు. రాష్ట్రంలో జగన్, కేంద్రంలో మోడీ పాలన పోతుందని తాము విశ్వసిస్తున్నామని రామకృష్ణ అన్నారు. విలేకరుల సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి తాటిపాక మధు జిల్లా సహాయ కార్యదర్శి కే రాంబాబు నగర కార్యదర్శి వి కొండలరావు, జిల్లా కార్యవర్గ సభ్యులు కే శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ షాక్ తో పాడి గేదె మృతి

- విద్యుత్ శాఖా సిబ్బంది అజాగ్రత్తే కారణం అంటున్న వెల్లటూరు స్థానికులు





**జి.కొండూరు,మే 18 (వార్తాప్రభ) :** విద్యుత్ షాక్ తో పాడి గేదె మృతి చెందిన ఘటన ఎన్టీఆర్ జిల్లా, జి.కొండూరు మండలం, కుంటముక్కల గ్రామ శివారు కట్టు కాలవ బ్రిడ్జ్ పక్కన శనివారం చోటుచేసుకుంది.వివరాల్లో కి వెళితే మండలంలోని వెల్లటూరు గ్రామానికి చెందిన చింతపల్లి సత్యనారాయణకు చెందిన పాడి గేదె కుంటముక్కల గ్రామానికి చెందిన వేముల గురవయ్య పొలంలో మేత మేస్తుండగా అదే పొలంలో బోరు మోటారు వద్ద విద్యుత్ తీగ గేదె కు తగిలి ఉండడంతో గేదె అక్కడికక్కడే మృతి చెందింది.బోరు మోటారు సర్వీస్ నంబర్ 78 విద్యుత్తు స్తంభానికి ఉన్న ఎర్త్ వైర్ తగలడం వల్లే విద్యుత్ షాక్ గురై గేదె మృతి చెందిందని ఆ గేదె యజమాని చింతపల్లి సత్యనారాయణ ఆరోపించారు.పాడి గేదె విలువ రూ.80 వేలని తెలిపాడు.తనది నిరుపేద కుటుంబమని, కుటుంబ పోషణకు ఆధారంగా ఉన్న పాడి గేదె మృతి చెందడం వల్ల తాను ఆర్థికంగా నష్టపోయానని ఆవేదన వ్యక్తం చేశాడు.ప్రభుత్వం నష్ట పరిహారం ఇప్పించి తన కుటుంబాన్ని ఆదుకోవాల ని గేదె యజమాని చింతపల్లి సత్యనారాయణ కోరారు.

# 24 నుంచి ఇంటర్మీడియట్,పదవ తరగతి అడ్వాన్స్డ్ సప్లిమెంటరీ పరీక్షలు



- జిల్లా రెవెన్యూ అధికారి సిహెచ్ సత్తిబాబు

**బాపట్ల,మే 18 (వార్తాప్రభ) :** ఈనెల 24 నుండి జరుగబోయే ఇంటర్మీడియట్ మరియు పదవ తరగతి అడ్వాన్స్డ్ సప్లిమెంటరీ పరీక్షలను ఎటువంటి లోపాలకు తావు లేకుండా కట్టుదిట్టంగా నిర్వహించాలని జిల్లా రెవెన్యూ అధికారి సిహెచ్ సత్తిబాబు సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం ఉదయం డిఆర్ఓ చాంబర్లో ఇంటర్మీడియట్, పదవ తరగతి అడ్వాన్స్డ్ సప్లిమెంటరీ పరీక్షల సన్నాహక కమిటీ సమావేశం నిర్వహించారు. తొలుత జిల్లా విద్యాశాఖ అధికారి నారాయణరావు మాట్లాడుతూ ఈనెల 24 నుండి జూన్ 3 వ తేదీ వరకు పదవ తరగతి అడ్వాన్స్డ్ సప్లిమెంటరీ పరీక్షలు జిల్లా వ్యాప్తంగా 11 పరీక్షా కేంద్రాల్లో ఉదయం 9:30 నుండి మధ్యాహ్నం 12:45 వరకు జరుగుతాయన్నారు. జిల్లా వ్యాప్తంగా 7384 మంది విద్యార్థులు పదవ తరగతి అడ్వాన్స్డ్ సప్లిమెంటరీ పరీక్షలకు హాజరవుతున్నారన్నారు. అదేవిధంగా ఇంటర్మీడియట్ అడ్వాన్స్డ్ సప్లిమెంటరీ పరీక్షలు ఈనెల 24 నుండి 31 వరకు జిల్లా వ్యాప్తంగా 21 పరీక్షా కేంద్రాల్లో ఉదయం 9:00 నుండి మధ్యాహ్నం 12:00 వరకు,మధ్యాహ్నం 2:30 నుండి సాయంత్రం 5:30 వరకు జరుగుతాయని, మొత్తం 9579 మంది విద్యార్థులు ఈ పరీక్షలకు హాజరవుతున్నట్లుగా జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖాధికారి యర్రయ్య వివరించారు. డి ఆర్ ఓ సత్తిబాబు మాట్లాడుతూ, పరీక్షా కేంద్రాల వద్ద విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు. అన్ని పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలుకు చర్యలు తీసుకోవాలని పోలీస్ అధికారులకు సూచించారు. అదేవిధంగా అంతరాయం లేని నిరంతర విద్యుత్ ప్రసారానికి చర్యలు తీసుకోవాలని విద్యుత్ అధికారులను ఆదేశించారు. అదేవిధంగా పరీక్షా కేంద్రాల వద్ద పరిశుభ్ర వాతావరణం , మంచినీటి సౌకర్యం కల్పించాలని, ఫస్ట్ ఎయిడ్ మెడికల్ కిట్లను అందుబాటులో ఉంచాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# సుబ్బుకు కొండబాబు ఆశీస్సులు




**కాకినాడ,మే 18 (వార్తాప్రభ) :** నారా లోకేష్ యువజన ఫౌండేషన్ రాష్ట్ర అధ్యక్షుడు,కాకినాడ తెలుగు దేశం పార్టీ జిల్లా మాజీ ఉపాధ్యక్షుడు మండపాక సుబ్బు పుట్టినరోజు సందర్భంగా కాకినాడ మాజీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు శుభాకాంక్షలు తెలిపి ఆశీర్వదించారు.ఫౌడేషన్ ద్వారా నిరుపేదలకు సేవలు చేస్తున్న సుబ్బు నిండు నూరేళ్ళ ఆయురారోగ్యాలతో ఉండాలని ఈ సందర్భంగా కొండబాబు దీవించారు.ఈ సందర్భంగా తెలుగు దేశం పార్టీ కార్యకర్తలు, అభిమానులు మధ్య కేక్ కట్ చేసి పుట్టిన రోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసిన బీజేపీ ఎమ్మెల్యేలు

(మొదటిపేజీ తరువాయి)

సీఎం రేవంత్ రెడ్డిని కలవడం, నా ప్రియమైన మిత్రుడు అనడం ప్రస్తుతం చర్చనీయాంశంగా మారింది. చాలా మంది చర్చించుకుంటున్న విషయం ఏమిటంటే సాధారణంగా రామ్ గోపాల్ వర్మ ఇలాంటి కార్యక్రమాలకు దూరంగా ఉంటారు. టాలీవుడ్ ఇండస్ట్రీ నిర్వహించే ఏ కార్యక్రమాలకు సరిగా హాజరుకాడు. శుక్రవారం యువ దర్శకులతో కలిసి రేవంత్ రెడ్డి ఇంటికి వెళ్లి ఆహ్వానించడం పలు చర్చలకు దారి తీస్తుంది. ప్రతీ ఏటా దర్శకరత్న దాసరి నారాయణరావు పుట్టిన రోజు సందర్భంగా మే 4న డైరెక్టర్స్ డే జరుపుకుంటున్నారు. ఈ సంవత్సరం కూడా ఘనంగా జరిపేందుకు డైరెక్టర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ముమ్మరంగా ఏర్పాట్లు చేస్తోంది. అయితే కొన్ని అనివార్య కారణాల వల్ల ఈ సంవత్సరం మే 4 కాకుండా మే 19న డైరెక్టర్స్ డే జరపాలని నిర్ణయించారు. దీంతో ఆదివారం రోజు డైరెక్టర్స్ డే నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి సినీ ప్రముఖులు వచ్చే అవకాశం ఉంది.

# జాతీయ పురస్కారానికి ఎంపికైన కృష్ణా జిల్లా డైట్ కాలేజీ ప్రిన్సిపాల్ (రిటైర్డ్) మన్నెం వీర గంగ ఆంజనేయులు



**గుడివాడ,మే 18 (వార్తాప్రభ) :** తెలుగు వెలుగు సాహితీ వేదిక స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న తెలుగు వెలుగు సాహితీ సాంస్కృతిక ఉత్సవాలు 2024ను పురస్కరించుకొని ఏర్పాటు చేసిన జాతీయ పురస్కారాలకు గాను ఆంధ్రప్రదేశ్ కి చెందిన విద్యారంగం లో విశిష్ట సేవలు అందించిన మన్నెం వీర గంగ ఆంజనేయులు డైట్ కాలేజీ ప్రిన్సిపాల్ (రిటైర్డ్) కి తెలుగు వెలుగు మహానంది జాతీయ పురస్కారానికి ఎంపిక చేసినట్లు తెలుగు వెలుగు సాహితీ వేదిక జాతీయ చైర్మన్ పోలోజు రాజ్ కుమార్ రాష్ట్ర అధ్యక్షులు బ్రహ్మశ్రీ డాక్టర్ అప్పనపల్లి భాస్కరాచార్యులు ఒక ప్రకటనలో తెలిపారు. వివిధ హోదాల్లో సామాజిక, సాంఘీక, విద్యా సేవా కార్యక్రమాలతో పాటు తెలుగు వెలుగు భాషాభివృద్ధికి తోడ్పడుతున్న సందర్భంగా ఆయనను ఎంపిక చేసినట్లు వారు తెలిపారు. ఈ నెల 19న ఆంధ్రప్రదేశ్ లోని ఒంగోలులో జరిగే కార్యక్రమంలో అతిథుల చేతుల మీదుగా మన్నెం వీర గంగ ఆంజనేయులు కి పురస్కారం ప్రధానం చేయనున్నట్లు వారు తెలిపారు.

# గెలుపు.... నువ్వా... నేనా

- బెట్టింగ్లకు వెళ్ళవద్దు -కోనేరు నాగేంద్ర ప్రసాద్



**ఎమ్మిగనూరు, మే 18 (వార్తాప్రభ) :** ఎమ్మిగనూరు నియోజకవర్గం లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో గెలుపు పోటాపోటీ గా ఉందని వినిపిస్తూవుంది. డబ్బు రెండు పార్టీలు పంచినా ఒక పార్టీ పంపకాల్లో బాగా విఫలం అయినట్లు తెలుస్తూవుంది. అయినా జగన్ పై వ్యతిరేకత, పార్టీ " గాలి పనిచేయడం తో డబ్బు అందుకున్నా ఓటు వేసినట్లు తెలుస్తూవుంది. ల్యాండ్ టైట్లింగ్ ఆక్ట్ పై వ్యతిరేకత,పార్టీ నాయకుడి ముఖం చూసైనా ఓటు వేయాలన్న ధోరణి లో ఓటు వేశారని తెలుస్తోంది. కేవలం పార్టీ " గాలి మీద ఆధారపడి అభ్యర్థి గెలవాలే గాని ఇతరంగా ఏ అంశం పనిచేయదు. మరో అభ్యర్థి కి డబ్బు, మహిళ, సొంత సామాజికవర్గం, ప్రచార సరళి, కొత్త వ్యక్తికి అవకాశం ఇవ్వాలన్న ఆలోచన, భూ మాఫియాల పై వ్యతిరేక వంటి అంశాలు కలసి వచ్చే అవకాశం ఎక్కువగా ఉంది. కుర్ణి కులస్తుల ఓట్లు ఎమ్మిగనూరు పట్టణం లో మెజార్టీ ని నిర్ణయిస్తాయి. ఏది ఏమైనా... ఎమ్మిగనూరు నియోజకవర్గం లో.... ఢిల్లీ లో మోడీ, ముఖ్యమంత్రి గా చంద్రబాబు, స్థానికంగా కొత్త అభ్యర్థి రావాలన్న ధోరణి లో ఓటింగ్ సరళి జరిగినట్లు తెలుస్తూవుంది. ఈ కారణంగానే ఎమ్మిగనూరు లో భారీ గా క్రాస్ ఓటింగ్ జరిగింది. కౌంటింగ్ జరిగే వరకు ఊహలు ఎన్ని జరిగినా ప్రజలు ఎన్నికల ఫలితాల పై బెట్టింగ్ లు వంటి దురలవాట్ల జోలికి వెళ్ళవద్దనీ కోనేరు నాగేంద్ర ప్రసాద్ విజ్ఞప్తి చేశారు

# పుచ్చకాయ గింజలు పడేస్తున్నారా? ఈ విషయం తెలిస్తే జాగ్రత్త పడతారు!

VARTHAPRABHA HEALTH

- వేసవిలో పుచ్చకాయలకు భలే గిరాకీ
- శరీరం డీహైడ్రేషన్ కాకుండా కాపాడే వాటర్‌మెలన్
- గింజల్లోనూ బోల్డన్ని పోషకాలు

వార్తాప్రభ ఆరోగ్య చిట్కాలు





వేసవిలో పుచ్చకాయకు ఉండే గిరాకీ అంతాఇంతా కాదు. శరీరం కోల్పోయిన నీటిని తిరిగి సమకూర్చడంలోను, డీహైడ్రేషన్ కాకుండా కాపాడడంలోనూ దీని పాత్ర అమోఘం. అంతేకాదు, ఇందులో బోల్డన్ని పోషక విలువలు కూడా ఉన్నాయి. సాధారణంగా పుచ్చకాయ కోసి తినే సమయంలో వాటి గింజలను పారేస్తుంటారు. అయితే, ఇప్పుడు చెప్పబోయే విషయం తెలిస్తే మాత్రం వాటిని జాగ్రత్తగా దాచిపెట్టుకుంటారు. ఆ గింజల్లో అంత గొప్పదనం ఏముందో తెలుసుకునేందుకు ఈ వీడియో చూడండి.

# ఇంట్లో ఇలాంటి వంటలు చేసుకున్నా ప్రమాదమే.. ఐసీఎమ్ఆర్ హెచ్చరిక

- అధిక కొవ్వులు, ఉప్పు ఉన్న ఆహార పదార్థాలు ఇంట్లో చేసుకున్నా నష్టమేనన్న ఐసీఎమ్ఆర్
- వీటితో పోషకాల కొరత ఏర్పడుతుందని హెచ్చరిక
- దీర్ఘకాలంలో ఈ ఆహారంతో జీవనశైలి వ్యాధుల బారిన పడాల్సి వస్తుందని వార్నింగ్
- కేలరీలకు పోషకాలు తోడైనప్పుడే అది హితకర ఆహారంగా మారుతుందన్న ఐసీఎమ్ఆర్



ఇళ్లల్లో కొందరు నూనె, నెయ్యి వంటివి బాగా దట్టించి వంటలు చేసుకుంటూ ఉంటారు. ఇళ్లల్లో చేసుకునే ఇలాంటి వంటకాలతో ఎటువంటి ప్రమాదం ఉండదని కూడా భావిస్తూ ఉంటారు. కానీ ఈ ధోరణి తప్పని భారత వైద్య పరిశోధన మండలి స్పష్టం చేసింది. ఆరోగ్యకరమైన ఆహారంపై తాజాగా పలు మార్గదర్శకాలు జారీ చేసిన ఐసీఎమ్ఆర్.. అధిక కొవ్వులు ఉండే ఆహారం విషయంలో అప్రమత్తంగా ఉండాలని పేర్కొంది. వీటితో పోషకాల లేమి ఏర్పడి చివరకు దీర్ఘకాలిక వ్యాధుల బారిన పడాల్సి వస్తుందని హెచ్చరించింది. ఐసీఎమ్ఆర్ ప్రకటన ప్రకారం, కొవ్వులు, ఉప్పు అధికంగా ఉన్న ఆహారంతో ఊబకాయం బారినపడతారు. "ఇలాంటి ఫుడ్స్ ద్వారా శరీరానికి కావాల్సిన అమైనో యాసిడ్స్, ఫ్యాట్స్, ఫైబర్ వంటి మాక్రోన్యూట్రియంట్స్, విటమిన్లు, మినరల్స్ వంటి ఫైటోన్యూట్రియంట్స్ తగిన మోతాదుల్లో అందవు. మైక్రో, మాక్రో పోషకాలలేమి కారణంగా రక్తహీనత, మెదడు సామర్థ్యం తగ్గడం, కొత్త విషయాలు నేర్చుకోవడంలో ఇబ్బందులు, డయాబెటిస్, ఊబకాయం వంటి జీవనశైలి వ్యాధులు వస్తాయి. కొవ్వులు, ఉప్పు అధికంగా ఉండే ఆహారంతో పేగుల్లోని హితకర బ్యాక్టీరియాపై ప్రతికూల ప్రభావం పడుతుంది. ఉప్పు ఎక్కువగా తింటే బీపీ పెరుగుతుంది. ఇది కిడ్నీలపై ప్రభావం చూపిస్తుంది " అని ఐసీఎమ్ఆర్ పేర్కొంది. కొవ్వులు, ఉప్పు అధికంగా ఉన్న ఆహారాల్లో కేలరీలు ఎక్కువగా, పోషకాలు తక్కువగా ఉంటాయని పేర్కొంది. నెయ్యి, నూనె, బటర్, పామ్ ఆయిల్, వనస్పతిల్లో సంతృప్త కొవ్వులు ఎక్కువగా ఉంటాయని, ఇవి పలు అనారోగ్య సమస్యలకు దారి తీస్తాయని హెచ్చరించింది. ఐసీఎమ్ఆర్ మార్గదర్శకాల ప్రకారం, రోజుకు 10 గ్రాములకు మించి సంతృప్తకర కొవ్వులు తీసుకోవడం అనారోగ్యకారకం. ఉప్పును కూడా రోజుకు 5 గ్రాములకు మించి తినకూడదు. ఇక చక్కెర కూడా రోజుకు 25 గ్రాములకు మించి తినకూడదు. కేలరీలకు విటమిన్లు, మినరల్స్, పీచు పదార్థం తోడైనప్పుడే అది ఆరోగ్యకరమైన ఆహారంగా మారుతుందని ఐసీఎమ్ఆర్ పేర్కొంది.

# బంగాళాఖాతంలో వాయుగుండం

- కోస్తాంధ్రకు అతి భారీ వర్ష సూచన
- ఈ నెల 22 నాటికి నైరుతి బంగాళాఖాతంలో అల్పపీడనం
- మే 24 నాటికి వాయుగుండం
- ఏపీ, తెలంగాణలో మోస్తరు నుంచి భారీ వర్షాలు
- కోస్తాంధ్ర, తెలంగాణ జిల్లాల్లో అక్కడక్కడ భారీ నుంచి అతి భారీ వర్షాలు
- దక్షిణ అండమాన్ సముద్రంలో చురుగ్గా నైరుతి రుతుపవనాలు
- 23 వరకు ఏపీ, తెలంగాణలో మోస్తరు నుంచి భారీ వర్షాలు





**విశాఖపట్నం,మే 18 (వార్తాప్రభ) :** బంగాళాఖాతంలో వాయుగుండం ఏర్పడే అవకాశాలు ఉన్నట్టు వాతావరణ శాఖ వెల్లడించింది. ఈ నెల 22న నైరుతి బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడే సూచనలు ఉన్నట్టు తెలిపింది. అల్పపీడనం బలపడి మే 24 నాటికి వాయుగుండంగా మారుతుందని వివరించింది. ప్రస్తుతం కోస్తాంధ్ర, రాయలసీమ మీదుగా శ్రీలంక వరకు ఉపరితల ద్రోణి ఆవరించి ఉంది. సముద్ర మట్టానికి 3.1 కిలోమీటర్ల ఎత్తున ఉపరితల ద్రోణి కొనసాగుతోంది. అదే సమయంలో తమిళనాడులోని ఉత్తర భాగం వరకు ఉపరితల ఆవర్తనం విస్తరించి ఉంది. ఈ నేపథ్యంలో, ఏపీ, తెలంగాణ రాష్ట్రాల్లో మే 23 వరకు మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతవరణ శాఖ పేర్కొంది. కోస్తాంధ్రతో పాటు, తెలంగాణ జిల్లాల్లో అక్కడక్కడ భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వెల్లడిం చింది. మరోవైపు నైరుతి రుతుపవనాల విషయంలో వాతావరణ శాఖ తియ్యని కబురు అందించింది. నైరుతి రుతుపవనాలు దక్షిణ అండమాన్ సముద్రంలో ప్రవేశించాయని, ప్రస్తుతం ఇవి చురుగ్గా కదులుతున్నాయని వివరించింది. రేపటికి బంగాళాఖాతంలోని ఆగ్నేయ ప్రాంతాలపై నైరుతి రుతుపవనాలు విస్తరిస్తాయని తెలిపింది.

**22 నాటికి నైరుతి బంగాళాఖాతంలో అల్పపీడనం :** ఈ నెల 22న నైరుతీ బంగాళాఖాతంపై అల్పపీడనం ఏర్పడే సూచనలు ఉన్నట్లు వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. ఇది బలపడి మే 24 నాటికి వాయుగుండంగా మారే అవకాశం ఉంది. కోస్తాంధ్ర, రాయలసీమ మీదుగా శ్రీలంక వరకూ ఉపరితల ద్రోణి ఆవరించి ఉంది. సముద్రమట్టానికి 3.1 కిలోమీటర్ల ఎత్తున ఇది కొనసాగుతోంది. ఈ కారణంగా ఈ నెల 23 వరకూ ఏపీ, తెలంగాణలో మోస్తరు నుంచి భారీ వర్షాలు పడే అవకాశం ఉన్నట్లు అధికారులు వెల్లడించారు. కోస్తాంధ్ర, తెలంగాణ జిల్లాల్లో భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపారు.

# ఏపీలోని మూడు జిల్లాలకు ఎస్పీల నియామకం







**అమరావతి,మే 18 (వార్తాప్రభ) :** ఆంధ్రప్రదేశ్ ఎన్నికల్లో జరిగిన గొడవలు అన్నీ ఇన్నీ కావు. ముఖ్యంగా ఎన్నికల తర్వాత కూడా పల్నాడు, అనంతపురం, తిరుపతి జిల్లాలు రణరంగంగా మారిన పరిస్థితి. దీంతో ఈ మొత్తం వ్యవహారంపై కేంద్ర ఎన్నికల కమిషన్ కన్నెర్రజేసి ఆయా జిల్లాల ఎస్పీలు, పలువురు పోలీసు ఉన్నతాధికారులపై వేటు వేసింది. ఇందులో పల్నాడు, తిరుపతి, అనంతపురం జిల్లాలకు చెందిన ఎస్పీలు, పలువురు పోలీసు ఉన్నతాధికారులు ఉన్నారు. ఏపీలో అసలేం జరుగుతోందని రాష్ట్ర సీఎస్, డీజీపీలను ఢిల్లీకి పిలిపించుకున్న ఈసీ సమగ్ర నివేదిక కోరడం జరిగింది. మరోవైపు సిట్ కూడా ఏపీలోకి దిగిపోయింది. సరిగ్గా ఈ పరిస్థితుల్లోనే మూడు జిల్లాలకు కొత్త పోలీస్ బాస్‌లను కేంద్ర ఎన్నికల కమిషన్ నియమించడం జరిగింది.

**వైసీపీ పోలీసింగ్‌పై కొరడా :** పల్నాడు జిల్లాకు మల్లికా గర్గ్, తిరుపతి జిల్లాకు హర్షవర్ధన్, అనంతపురం జిల్లాకు గౌతమి శాలిని నియమిస్తున్నట్లు కేంద్ర ఎన్నికల కమిషన్ ఓ ప్రకటనలో తెలిపింది. ఈ మేరకు శనివారం సాయంత్రం ఏపీ సీఎస్ జవహర్ రెడ్డికి సీఈసీ ఆదేశాలు జారీ చేశారు. కాగా తిరుపతి, పల్నాడు, అనంతపురం జిల్లాల్లో జరిగిన అల్లర్లపై వెంటనే చర్యలు చేపట్టిన ఈసీ మూడు జిల్లాల్లో ఉన్న ఎస్పీలను బదిలీ చేసింది. దీంతో ఈ పోస్టులు ఖాళీ అయ్యాయి. ఎస్పీ స్థాయి ఐపీఎస్ అధికారులు లేరని, మూడు పోస్టులకు ఏపీ ప్రభుత్వం ఐదుగురు పేర్లతో కూడిన ప్యానల్‌ను పంపించింది. ఒక్కో ఎస్పీ పోస్టుకు ముగ్గురు పేర్ల చొప్పున ప్యానల్ పంపాల్సిందేనని ఈసీ ఆదేశాలు జారీ చేసింది. దీంతో ఒక్కో ఎస్పీ పోస్టుకు ముగ్గురేసి అధికారుల పేర్లను సీఎస్ పంపడం జరిగింది. అనంతరం పల్నాడు, అనంతపురం, తిరుపతి ఎస్పీలుగా ముగ్గుర్ని నియమించడం జరిగింది. ఇదిలా ఉంటే పల్నాడు జిల్లాకు కొత్త కలెక్టర్‌గా లత్కర్ శ్రీకేశ్ బాలాజీని ఎన్నికల కమిషన్ శనివారం నియమించింది.

# డెంగ్యూ వ్యాధి పై అవగాహన అవసరం

- సామాజిక కార్యకర్త డోన్ పి. మహమ్మద్ రఫీ
- మే లో జాతీయ డెంగ్యూ దినోత్సవం సందర్బంగా



**డోన్ పట్టణం,మే 18 (వార్తాప్రభ) :** డెంగ్యూ గురించి అవగాహన పెంచడానికి , వ్యాధి నియంత్రణ కోసం నివారణ చర్యలు పై అవగాహణ పెంచడం కొరకు మే 16 న జాతీయ డెంగ్యూ దినోత్సవాన్ని జరుపుతున్నారని అవగాహణతో డెంగ్యూ వ్యాధిని నిర్మూలించవచ్చని సామాజిక వేత్త డోన్ పి.మహమ్మద్ రఫి పేర్కొన్నారు. డెంగ్యూ వ్యాధి దోమలతో వస్తుందనే విషయం తెలిసిందే. ఈ దోమను టైగర్ దోమ అని కూడా అంటారు. ఈ దోమలు పగటిపూటే కుడుతాయి. దోమలు కుట్టకుండ చూసుకోవటం వల్ల విషజ్వరాలు రాకుండ చూసుకోవచ్చునని సామాజిక కార్యకర్త డోన్ పి. మహమ్మద్ రఫి తెలిపారు.

**జాగ్రత్తలు..** డెంగ్యూ వ్యాధి రాకుండా ఉండాలంటే తగిన జాగ్రత్తలు తీసుకోవడం ఉత్తమం. దోమ కాటు చాలా ప్రమాదకరమైంది. దోమ కాటు వల్ల డెంగ్యూ కాకుండ మలేరియ ,మెదడువాపు, చికెన్ గున్యా మొదలగు వ్యాధులు వ్యాపిస్తాయి. వాటిని తరిమికొట్టాలంటే పరిసరాల పరిశుభ్రతతోనే సాధ్యం. విషజ్వరాలనుండి కాపాడుకోవాలంటే దోమల నివారణకు ప్రజలందరు భాగస్వాములు కావాలి. అప్పుడే విషజ్వరాల నుండి కాపాడుకోగలమని సామాజిక కార్యకర్త డోన్ పి. మహమ్మద్ రఫి సూచించారు.

**దోమల నివారణకు కొన్ని జాగ్రత్తలు:-** నిల్వ ఉన్న నీటిలో దోమలు వృద్ధి చెందుతాయి. కాబట్టి నీరు ఎక్కడా నిల్వ ఉండకుండా జాగ్రత్త పడాలి. దోమలు ఇంట్లోకి రాకుండా కిటికీలు, వెంటీలేటర్లకు నెట్ అమర్చుకోవాలి. దోమలు ఉన్నాయనుకున్నపుడు క్రిమి సంహారక మందులు చల్లాలి. దోమ తెరలను ఉపయోగించాలి. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి. మొక్కల కుండీలు, పూల కుండీలలో నీళ్లు ఎప్పటికప్పుడు మారుస్తూ ఉండాలి. కూలర్లలోని నీటిని ఎప్పటికప్పుడు మారుస్తు ఉండాలి. వాటిలో నీళ్లు తీయడంలో అశ్రద్ధ చేస్తే ఆ నీటిలో దోమలు వృద్ధి చెందేందుకు అవకాశం ఏర్పడుతుంది. ఆహార పదార్థాలపై ఈగలు వాలకుండా మూత పెట్టుకోవాలని సామాజిక కార్యకర్త డోన్ పి. మహమ్మద్ రఫి తెలిపారు.

# 4వ తేదిన ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వస్తుంది

- ఈసీ అనుమతి తో అన్నదాతలకు పంట నష్ట పరిహారం చెల్లింపు
- అధికారంలోకి వచ్చిన వెంటనే అభివృద్ధి పై దృష్టి సారిస్తాం



**ఎమ్మిగనూరు,మే 18 (వార్తాప్రభ) :** ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని మంత్రాలయం ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డి అన్నారు. శనివారం మండల పరిధిలోని రాంపురం గ్రామంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ టీడీపీ వారు ఎన్నికల ముందు పథకాలకు సంబంధించిన డబ్బులు చెల్లించకుండా ఎన్నికల సంఘం కు ఫిర్యాదు చేసి చెల్లింపులు నిలిపివేశారు. చెప్పిన మాట ప్రకారం అన్నదాతకు చెల్లించాల్సిన పంట నష్ట పరిహారం ను అదే ఎన్నికల సంఘం అనుమతి తో చెల్లించడం జరిగింది. ఎన్నికల ముందు టీడీపీ ఎన్ని కుట్రలు చేసినా ప్రజలంతా వైస్సార్సీపీ వైపే నిలిచారు. 4వ తేదీన ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రాబోతుంది. అధికారంలోకి వచ్చిన వెంటనే సంక్షేమ పథకాల అమలుతో పాటు నియోజకవర్గ అభివృద్ధి పై దృష్టి సారిస్తామని ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్రంలో జరుగుతున్న అల్లర్ల నేపథ్యంలో నియోజకవర్గంలోని వైస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలను ఎవ్వరూ రెచ్చగొట్టిన రెచ్చిపోకుండా సమన్వయంతో ఉండాలని సూచించారు. నియోజకవర్గంలోని మంత్రాలయం మండలం లో 11,755 మంది రైతులకు రూ 14,44కోట్లు, పెద్దకడబూరు మండలంలో 15,674 రైతులకు 16,34 కోట్లు, కోసిగి 12,230 రైతులకు రూ 15,84 కోట్లు, కౌతాళం మండలంలో 17,882 మంది రైతులు రూ 27,45 కోట్లు నియోజక వర్గంలోని 57,541 మంది రూ 74, 08 కోట్లు మంజూరయ్యాయని తెలిపారు. అంతకు ముందు తుంగభద్ర గ్రామంలో వెలసిన శ్రీ కన్యాకపరమేశ్వరి జయంతి సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కలు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో వైస్సార్సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పురుషోత్తం రెడ్డి, రైతులు తదితరులు పాల్గొన్నారు

# కాకతీయ యూనివర్సిటీ వీసీపై విజిలెన్స్ విచారణకు ప్రభుత్వం ఆదేశం

- యూనివర్సిటీ నిధుల దుర్వినియోగం, నిబంధనలకు విరుద్ధంగా అధ్యాపకుల తొలగింపు
- అక్రమ బదిలీలు, పీహెచ్‌డీ అడ్మిషన్ ప్రక్రియలో అక్రమాలు వంటి ఆరోపణలు ఎదుర్కొంటున్న వీసీ
- యూనివర్సిటీ భూములు అన్యాక్రాంతమవుతున్నా వీసీ పట్టించుకోలేదని ఆరోపణలు



**హైదరాబాద్, మే 18 (వార్తాప్రభ) :** కాకతీయ యూనివర్సిటీ నిధుల దుర్వినియోగం, నిబంధనలకు విరుద్ధంగా అధ్యాపకుల తొలగింపు, అక్రమ బదిలీలు, పీహెచ్‌డీ అడ్మిషన్ ప్రక్రియలో అక్రమాలు వంటి ఆరోపణలు ఎదుర్కొంటున్న వీసీ టీ.రమేశ్‌పై విజిలెన్స్ విచారణకు తెలంగాణ ప్రభుత్వం ఆదేశించింది. విశ్వవిద్యాలయం భూములు అన్యాక్రాంతమవుతున్నప్పటికీ పట్టించుకోవడం లేదని ఆయనపై ఆరోపణలు ఉన్నాయి. వీసీ రమేశ్ అక్రమాలకు పాల్పడుతున్నారంటూ విద్యార్థులు చాలాకాలంగా పెద్ద ఎత్తున ఆందోళనలు చేస్తున్నారు. ఈ విషయంలో గత ప్రభుత్వంలో ఎన్ని ఫిర్యాదులు చేసినా ఆందోళనలు చేసినా పట్టించుకోలేదని విద్యార్థి సంఘాల నేతలు అంటున్నారు. ఈ క్రమంలో వీసీ రమేశ్‌పై రేవంత్ రెడ్డి ప్రభుత్వం విజిలెన్స్ విచారణకు ఆదేశించింది.

# ఇసుక రవాణా లారీలకు టార్పాలిన్ తప్పనిసరి చేయండి

- గనులశాఖకు హైకోర్టు ఆదేశం..






**విజయవాడ,మే 18 (వార్తాప్రభ) :** ఇసుక, ఇతర ఖనిజ సంపదను రవాణా చేసే లారీలు, ట్రక్కులపై తప్పనిసరిగా టార్పాలిన్ వేసేలా చూడాల్సిందిగా హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. రోడ్డుపై ప్రయాణిస్తున్న సమయంలో మీ ముందు ఏదైనా లారీ వెళితే.. ఒక్కసారిగా ఆ లారీ వెంట పెద్ద ఎత్తున దుమ్ము, దూళి చెలరేగుతుంటుంది. ఒక్కోసారి వాహనంలో నుంచి ఇసుక గాలికి ఎగిరి వాహనదారులు కళ్లల్లో పడుతుంది. ఇది అనేక సార్లు పెను ప్రమాదాలకు కారణమవుతోంది. సాధారణంగా ఇసుక, ఇతర ఖనిజ సంపద రవాణా సమయంలో లారీలపై తప్పనిసరిగా టార్పాలిన్ వేయాలి. కానీ, లారీ డ్రైవర్లు వీటిని ఎక్కడా అమలు చేయడం లేదు. దీనివల్ల ప్రమాదాలు జరుగుతున్నాయి. దీనిపై హైకోర్టు కీలక ఆదేశాలు ఇచ్చింది. ఇసుక, ఇతర ఖనిజ సంపద రవాణా సమయంలో లారీలు వల్ల కలుగుతున్న వాయు, శబ్ద కాలుష్య నివారణ, గ్రామస్తులకు కలుగుతున్న అసౌకర్య తొలగించేందుకు హైకోర్టుకు కీలక చర్యలు చేపట్టింది. విచారణలో కోర్టుకు సహాయకులుగా(అమికస్‌క్యూరీ) వ్యవహరిస్తున్న సీనియర్ న్యాయవాదులు నోర్మా అల్వారెస్, కేఎస్ మూర్తి చేసిన పలు సూచనలను ధర్మాసనం పరిగణలోకి తీసుకుంది. ఇసుక రవాణా చేస్తున్న అన్ని ట్రక్కులపై టార్పాలిన్లు కప్పడం తప్పనిసరి చేసేలా రాష్ట్రంలో ప్రస్తుతం మైనింగ్ కార్యకలాపాలు నిర్వహిస్తున్న జీసీకేసీ ప్రాజెక్ట్స్, ప్రతిమ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ సంస్థలను ఆదేశిస్తూ ఉత్తర్వులు ఇవ్వాలని హైకోర్టు గనులు, భూగర్భశాఖ అధికారులను ఆదేశించింది. టార్పాలిన్ కప్పకుండా రవాణా చేస్తే ఎంత జరిమానా విధించాలనే విషయంపై తదుపరి విచారణలో తేలుస్తామని హైకోర్టు పేర్కొంది. ఈ విషయమై సలహాలు ఇచ్చే అంశాన్ని ఏజీ, అమికస్ క్యూరీలకు హైకోర్టు విడిచిపెట్టింది. ట్రక్కులు ఏ సమయంలో తిరిగేందుకు అనుమతించాలనే దానిపైనా అమికస్ క్యూరీ, ఇసుక రవాణాలో భాగస్వాములైన వారితో సంప్రదించాల్సిన అవసరం ఉన్న నేపథ్యంలో.. తదుపరి విచారణలో ఈ అంశాన్ని చర్చిస్తామని హైకోర్టు పేర్కొంది. తదుపరి విచారణను జూలై 31కి హైకోర్టు వాయిదా వేసింది.

# పల్నాడులో హింసాత్మక ఘటనలపై భారీగా కేసులు నమోదు

**గుంటూరు,మే 18 (వార్తాప్రభ) :** పల్నాడు జిల్లాలో ఎన్నికల రోజు, ఆ తర్వాత జరిగిన హింసాత్మక ఘటనలపై పోలీసులు భారీగా కేసులు నమోదు చేస్తున్నారు. ఇప్పటికే తెలుగుదేశం, వైసీపీ వర్గీయులపై వందల సంఖ్యలో కేసులు నమోదు చేశారు. దాడులు, ఘర్షణలకు సంబంధించిన వీడియోల సాయంతో నిందితులను గుర్తిస్తున్నారు. పోలీసుల తీరుపై తెలుగుదేశం కార్యకర్తల కుటుంబీకులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఘర్షణల సమయంలో తమ వారు అక్కడ లేపోయి-ఎనా అన్యాయంగా కేసుల్లో ఇరికించారని ఆరోపిస్తున్నారు. గురజాల నియోజకవర్గంలో 100 కేసులు నమోదు చేసి 192 మంది పేర్లను ఎఫ్ఐఆర్‌లో చేర్చారు. దాచేపల్లి మండలంలో 70, పిడుగురాళ్ల మండలంలో 62 మందిపై కేసులు పెట్టారు. మరో 67మందిపై ఐపీసీ 307, 324, 323 సెక్షన్ల కింద కేసులు నమోదు చేశారు. సత్తెనపల్లి నియోజక వర్గంలో 34 కేసులు 70 మంది నిందితులను గుర్తించారు. పెదకూరపాడు నియోజకవర్గంలో ఐదు కేసులు, 99 మంది నిందితులను గుర్తించారు. నరసరావుపేట నియోజకవర్గంలో 20 కేసులు నమోదు చేసి 60 మందిని నిందితులుగా చేర్చారు. మరో 11 మందిపై ఐపీసీ 147, 148, 324 సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. మాచర్లలో అత్యధికంగా హింసాత్మక ఘటనలు జరిగినప్పటికీ కేసుల విషయంలో అధికారులు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా గోప్యత పాటిస్తున్నారు.

## వార్తాప్రభ సినిమా..





# యమసందడిగా “ఐ-20” పాటలు - ప్రచారచిత్రం విడుదల!!

పి.ఎన్.ఆర్ ప్రొడక్షన్స్ సమర్పణలో ఆవిష్కార్ మూవీ క్రియేషన్స్ పతాకంపై సూగూరి రవీంద్ర దర్శకత్వంలో పి.బి.మహేంద్ర నిర్మించిన న్యూ ఏజ్ యాక్షన్ థ్రిల్లర్ “ఐ - 20”. బివేర్ ఆఫ్ గర్ల్స్ (అమ్మాయిలతో జాగ్రత్త) అనేది ఉప శీర్షిక. కొమ్ము మనోహర దేవి సహ నిర్మాత. సూర్యరాజ్ - మెరీనా సింగ్ జంటగా నటించిన ఈ చిత్రం పాటలు, ప్రచారచిత్రం ప్రసాద్ ల్యాబ్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విడుదల చేశారు.ప్రముఖ ఆడియో సంస్థ మధుర ఆడియో ద్వారా ఈ చిత్రం పాటలు లభ్యం కానున్నాయి!! తెలుగు నిర్మాతల మండలి అధ్యక్షులు కె.ఎల్.దామోదర్ ప్రసాద్, ప్రముఖ దర్శకనిర్మాత లయన్ సాయి వెంకట్, ప్రముఖ దర్శకులు వి.సముద్ర ముఖ్య అతిథులుగా హాజరై చిత్ర బృందానికి శుభాకాంక్షలు తెలిపారు. సినిమా ఘన విజయం సాధించాలని ఆకాంక్షించారు. ఎన్నో వ్యయప్రయాసలకోర్చి రూపొందించిన “ఐ - 20” అందరికీ నచ్చుతుందనే ఆశాభావాన్ని దర్శకనిర్మాతలు వ్యక్తం చేశారు!! మ్యూజిక్ డైరెక్టర్ మహావీర్ యెలెందర్, గీత రచయిత దేవకరణ్, సినిమాటోగ్రాఫర్ రామ్ ప్రసాద్, కొరియోగ్రాఫర్స్ శైలజ- శ్యామ్ తదితర చిత్రబృందం ఈ వేడుకలో పాల్గొన్నారు. రాగిణి, లీరిషా (సూపర్ ఉమెన్), చిత్రం శ్రీను, జోష్ రవి, పొట్టి చిట్టిబాబు, సద్దాం హుస్సేన్, రియాజ్, పర్ళ, పల్లెమోని శ్రీనివాస్, వినోద్ నాయక్ తదితరులు ఈ చిత్రంలో ఇతర కీలకపాత్రలు పోషించారు!!

# శివ కంఠంనేని తాజా చిత్రం “బిగ్ బ్రదర్” ఈనెల 24 విడుదల!!

- “రాజమౌళి ఆఫ్ భోజపురి” గోసంగి సుబ్బారావు రీ-ఎంట్రీ



“అక్కడొకడుంటాడు, మధురపూడి గ్రామం అనే నేను, రాఘవరెడ్డి” చిత్రాలతో రివార్డులు, అవార్డులు దండిగా పొందిన బహుముఖ ప్రతిభాశాలి శివ కంఠంనేని టైటిల్ రోల్ ప్లే చేసిన “బిగ్ బ్రదర్” సెన్సార్ సహా అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకుని ఈనెల 24న రెండు తెలుగు రాష్ట్రాల్లో భారీ ఎత్తున విడుదల కానుంది. భోజపురిలో అపజయం అనేది లేకుండా దూసుకుపోతూ “రాజమౌళి ఆఫ్ భోజపురి”గా నీరాజనాలు అందుకుంటున్న ప్రముఖ దర్శకులు గోసంగి సుబ్బారావు చాలా విరామం అనంతరం తెలుగులో రీ-ఎంట్రీ ఇస్తూ రూపొందించిన “బిగ్ బ్రదర్” చిత్రాన్ని లైట్ హౌస్ సినీ మ్యాజిక్ పతాకంపై జి.రాంబాబు యాదవ్ సమర్పణలో కె. శివశంకర్ రావు - ఆర్.వెంకటేశ్వరరావు సంయుక్తంగా నిర్మించారు. ఘంటా శ్రీనివాసరావు ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్. ఫ్యామిలీ డ్రామా నేపథ్యంలో ఔట్ అండ్ ఔట్ యాక్షన్ ఎంటర్టైనర్ గా భారీ బడ్జెట్ తో తెరకెక్కిన ఈ చిత్రంలో శివ కంఠంనేని సరసన ప్రియా హెగ్డే నటించగా... శ్రీ సూర్య, ప్రీతి శుక్లా ఇంకో జంటగా నటించారు!! చిత్రం విడుదల సందర్భంగా దర్శకసంచలనం గోసంగి సుబ్బారావు మాట్లాడుతూ... “అన్నదమ్ముల అనుబంధం నేపథ్యంలో... ఫ్యామిలీ డ్రామా, సెంటిమెంట్ దట్టించి ఔట్ అండ్ ఔట్ యాక్షన్ ఎంటర్టైనర్ గా తెరకెక్కిన చిత్రం “బిగ్ బ్రదర్”. శివ కంఠంనేని మరోసారి ఇందులో అవార్డ్ విన్నింగ్ పెర్ఫార్మన్స్ కనబరిచారు. నందమూరి కళ్యాణ్ రామ్ సూపర్ హిట్ చిత్రం “బింబిసార”కు యాక్షన్ కొరియోగ్రఫీ చేసిన ఫైట్ మాస్టర్ రామకృష్ణ డిజైన్ చేసిన రొమాంఛిత పోరాటాలు “బిగ్ బ్రదర్” చిత్రానికి బిగ్ ఎట్రాక్షన్. ఈనెల 24న రెండు తెలుగు రాష్ట్రాల్లో భారీగా విడుదల చేస్తున్నాం. ఈ చిత్రంతో తెలుగులో రీ-ఎంట్రీ ఇస్తుండడం చాలా సంతోషంగా ఉంది. ఇకపై తెలుగులో వరసగా సినిమాలు చేస్తాను” అన్నారు!! గౌతంరాజు, గుండు సుదర్శన్, రాజేందర్ ఇతర ముఖ్య పాత్రలు పోషించిన ఈ చిత్రానికి పి.ఆర్.ఒ: ధీరజ్-అప్పాజీ, డాన్స్: రాజు పైడి, స్టంట్స్: రామకృష్ణ, ఎడిటింగ్: సంతోష్, కెమెరా: ప్రకాష్, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: ఘంటా శ్రీనివాసరావు, సమర్పణ: జి.రాంబాబు యాదవ్, నిర్మాతలు: కె.శివశంకర్ రావు - ఆర్.వెంకటేశ్వరరావు, రచన - దర్శకత్వం: గోసంగి సుబ్బారావు!!



Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada .krishna Dist. AP. and Published from # 34-2-74, Bellapu Shobhanadri Street, Kasthuribaipeta, Vijayawada. Krishna Dt. AP Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188